నవతెలంగాణ

వరంగల్

1

శుక్రవారం జనవరి 03, 2025

భర్త సమాధి వద్ద భార్య ఆత్మహత్య

నవతెలంగాణ-కాశిబుగ్గ



భర్త మరణంతో మానసికంగా కుంగిపోయిన భార్య చివరకు ఆయన సమాధి వద్దే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. నగరంలోని దేశాయిపేటకు చెందిన జన్ను సారయ్య కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. మూడేండ్ల క్రితం సారయ్య అనారోగ్యంతో మృతి చెందారు. అప్పటి నుండి జన్ను సమ్మక్క (61) భర్తను తలుచుకొని నిత్యం కుమిలిపోయేది. ఈ క్రమంలో మంగళవారం భర్త సమాధి వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుమారుడు బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇంతేజార్ గంజ్ పోలీసులు తెలిపారు.



పాత కమిటీ పేర్లతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దు

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్‌నాయక్

నవతెలంగాణ-సంగెం

గతంలో ఉన్న యూత్ కాంగ్రెస్ కమిటీలు రద్దయినందున కొత్త కమిటీలు వేసేంత వరకు పాత కమిటీలతో ఎవరు కూడా యూత్ కాంగ్రెస్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయరాదని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోతు రమేష్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన మాటాడుతూ... త్వరలో నూతన కమిటీలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఇంతకుముందు ఉన్న యూత్ కమిటీలు అన్ని రద్దు చేయబడినవని, ఈ సంక్రాంతికి నూతన కమిటీలను వేయనున్నట్టు తెలిపారు. అప్పటి వరకు ఎవరూ తమ పాత పదవులను పెట్టకూడదని హెచ్చరించారు. ప్రోటోకాల్ పాటించకుండా ఫ్లెక్సీలు గాని ఏ కార్యక్రమాలుగాని నిర్వహించకూడదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు, నార్లవాయి యూత్ మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు దామెరుప్పుల వీరేష్, గుండేటి శ్రీకర్, అగపాటి, రామకృష్ణ, చందు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



వీసీని కలిసిన లయన్స్ క్లబ్, ఉప గవర్నర్

నవతెలంగాణ-వర్ధన్నపేట

నూతన సంవత్సరం సందర్భంగా లయన్స్ క్లబ్ ఉప గవర్నర్‌తో పాటు పలువురు వీసీనికలిసి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లో కొండా లక్ష్మణ్‌బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ దండా రాజిరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రెండో ఉప గవర్నర్ నరహరి సుధాకర్‌రెడ్డి, స్పందన సర్వీసు సొసైటీ కార్యదర్శి లయన్స్ క్లబ్ థౌసండ్ పిల్లర్స్ హన్మకొండ అధ్యక్షులు చొప్పరి చొప్పరి సోమయ్యలు శాలువాతో సన్మానం చేశారు.



కోదండరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి జన్మదినం సందర్భంగా గురువారం కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేట అన్వేష్‌రెడ్డి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ దొండపాటి ఆదిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామునాయక్, రైతు కమిషన్ మెంబర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రకాష్

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రకాష్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించారు. డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సరైన సమయంలో అవసరమైన వైద్యాన్ని ప్రజలకు అందించాలని ఆదేశించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను నిర్దేశించిన సమయంలో చేపట్టి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, స్టాఫ్ నర్స్ చిన్ని, హెల్త్ సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి, దేవిక ఎన్ సిడి స్టాఫ్ నర్స్ సబిత, హెల్త్ అసిస్టెంట్ గొడిశాల భాస్కర్ లతోపాటు తదితర వైద్య సిబ్బంది ఉన్నారు.



వయోవృద్ధులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

వయోవృద్ధులకు వైద్య పరీక్షలను నిర్వహించినట్లు చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వయోవృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఈగ సత్యనారాయణ, సిహెచ్‌ఓ భద్రయ్య, సూపర్ వైజర్ సువార్త, ఎంఎల్ హెచ్‌పి యమున, హెల్త్ అసిస్టెంట్లు సురేందర్, సార్యనాయక్, ఏఎన్ఎం పుష్పలత, ఆశ కార్యకర్తలు శ్రీలత, అనిత, మంజుల, వైద్య సిబ్బంది, వయోవృద్ధుల సంక్షేమ సంఘం బాధ్యులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా వెలికితీసే పత్రిక నవతెలంగాణ

నల్లబెల్లి ఎస్సై వి గోవర్ధన్

నవతెలంగాణ-నల్లబెల్లి



నిర్భయంగా నిజాలను వెలికితీస్తూ ప్రజల మన్నన పొందిన పత్రికగా నవ తెలంగాణకు మంచి గుర్తింపు ఉందని నల్లాబెల్లి ఎస్సై వి గోవర్ధన్ అన్నారు. నవతెలంగాణ-2025 నూతన సంవత్సర క్యాలెండర్ను స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ అనుదినం కొత్త వరవడితో వార్తలను ప్రచురిస్తూ ప్రజల మన్నన పొందిన పత్రికగా నవతెలంగాణకు మంచి గుర్తింపు ఉందని అన్నారు. అందరి సహకారంతో వాస్తవాలను నిర్భయంగా ప్రచురిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల నవ తెలంగాణ రిపోర్టర్ సామల వీరన్న, పోలీస్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, వేణు, రేవంత్, శ్రావణ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వీధి నాటకాన్ని పోరాట ఆయుధంగా మార్చిన హష్మీ

- ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి దుర్గయ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ



వీధి నాటకాన్ని ఒక పోరాట ఆయుదంగా మార్చి, ప్రజలలో చైతన్యాన్ని కలిగించి పాలకవర్గాలలో దడ పుట్టించిన మహెూన్నత కళాకారుడు సఫ్దర్ హష్మీ అని ప్రజానాట్య మండలి వరంగల్ జిల్లా కార్యదర్శి వలదాసు దుర్గయ్య అన్నారు. గురువారం ఉర్సుగుట్ట వద్ద గల సీపీఐ(ఎం)కార్యాలయంలో సఫ్దర్ హష్మీ 35వ వర్ధంతి వేడుకలను ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దుర్గయ్య మాట్లాడుతూ ప్రజానాట్య మండలి వ్యవస్థాపకులలో ఒకరిగా ఉన్నా హష్మ అభ్యుదయ నాటక రచయితగా, దర్శకుడిగా, నటుడిగా సమాజానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. కాశ్మీర్, ఢిల్లీ విశ్వవిద్యాలయాలలో ఆంగ్ల సాహిత్య అధ్యాపకుడిగా పని చేస్తున్న హష్మీ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఎన్నికలలో రిగ్గింగ్ చేశారని ఆరోపించినప్పుడు ఆవివాదానికి ప్రతిస్పందనగా కుర్సీ కుర్సీ కుర్సీ అనే వీధి నాటకాన్ని నిర్మించి విస్తృతంగా ప్రచారం చేశాడని అన్నారు. ఢిల్లీ శివారులోని ఘజియాబాద్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అల్లా బోల్ అనే వీధి నాటకాన్ని పారిశ్రామిక వాడలో కార్మికుల హక్కుల కోసం ప్రదర్శిస్తుండగా నాటి పాలకవర్గాలు ఓర్వలేక వీధి నాటక ప్రదర్శన మధ్యలోనే హష్మీని గుండాలచే హత్య చేయించారని అన్నారు. వీధి నాటక ప్రక్రియను ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో ప్రజల సమస్యల మీద వీధి నాటకాలు రూపొందిస్తూ అనేక వేల ప్రదర్శనలు ఇస్తూ ప్రజలను చైతన్యవంతం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజా కళాకారులు తమ కలను ఏ విధంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయగలమో హష్మీ జీవితాన్ని చూసి నేర్చుకోవచ్చునన్నారు. హష్మీ ఆశయలను ప్రజానాట్య మండలి ద్వారా ప్రజల మధ్యకు తీసుకెళ్లి వారిని చైతన్యవంతం చేసి ప్రజా పోరాటాల వైపు మళ్లిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు రవి, జానీ, రాజు, మొగిలి, అశోక్, రమేష్ పాల్గొన్నారు.

మామిడి సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి

అధిక ఉత్పత్తి సాధించి మామిడి ఎగుమతుల్లో పోటీ పడాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా

నవతెలంగాణ-వరంగల్



మామిడి సాగులో ఆధునిక పద్ధతులు పాటించి అధిక ఉత్పత్తులు సాధించి ఎగుమతుల్లో పోటీ పడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వర్ధన్నపేట మండలం దమ్మన్నపేటలో శుక్రవారం జరిగే మామిడి రైతుల అవగాహన కార్యక్రమంపై పండ్ల మార్చంటస్, మార్కెటింగ్ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులతో జరిగిన సన్నాహక సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిలాలోని ముఖ్యంగా వర్ధన్నపేట, రాయపర్తి, పర్వతగిరి మండలాల్లో మామిడి పంట పండించే రైతులు ఉన్నందున నాణ్యమైన సాగు పొందేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవనాల అధికారుల ద్వారా రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు. మామిడిలో నాణ్యత ప్రమాణాలు పెంపొందించడం, ఎగుమతికి ఉండే విధంగా పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల పై సదస్సులో శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించనున్న దృష్ట్యా మామిడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, ఏఎంసి కార్యదర్శి నిర్మల, హార్టికల్చర్ అధికారి రాకేష్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఫ్రూట్ మార్చంట్ అధ్యక్షులు వెల్డి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

నవతెలంగాణ-వరంగల్



అభివృద్ధి పనులలో వేగం పెంచి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. గురువారం జిడబ్ల్యూఎంసి పరిధిలోని పలు ప్రాంతాల్లో అధికారులతో కలిసి స్మార్ట్ సిటీ పథకం కింద కొనసాగుతున్న అభివృద్ధి పనుల ప్రగతిని క్షేత్రస్థాయిలో కమిషనర్ పరిశీలించారు.ఈ సందర్భంగా బాలసముద్రం, పోతన సెకండరీ ట్రాన్స్ఫర్టేషన్లను పరిశీలించి నిర్వహణ కర్మ పద్ధతిలో జరగాలని, చెత్త సేకరణలో నగర ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య వాహనాల నిర్వహణను తప్పకుండా జరిగేలా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. రాంపూర్ బయో మైనింగ్‌లో కొనసాగుతున్న బయోమైనింగ్ పనులు రెండు నెలలుగా 100శాతం పూర్తిచేసి, ఆ స్థలాన్ని కాంట్రాక్టర్ అప్పజెప్పాలని కమిషనర్ ఆదేశించారు. నయీమ్‌నగర్ బ్రిడ్జ్ వద్ద రిటైనింగ్ వాల్స్ పందుల పురోగతిని పరిశీలించి పనుల్లో వేగం పెంచి ఈ నాటికి పూర్తి చేయాలని అన్నారు. క్రిస్టియన్ కాలనీలో నిర్మాణం కొనసాగుతున్న కమ్యూనిటీ హాల్ కమిషనర్ పరిశీలించి నిర్దేశిత గడువులోగా ఆ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట ఎస్ఈ ప్రవీణ్ చంద్ర,సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజిరెడ్డి ,ఈఈ మహేందర్, సంతోష్ బాబు తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ

నవతెలంగాణ-చెన్నారావుపేట



ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బాలకష్ణ, యుబిఐ లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్ సి వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కరచారి హాజరై మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు మితి మీరిపోయాయని సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎక్కువ శాతం యువత ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలకు గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్, సిసి కిరణ్‌కుమార్, ఎంపిఎస్ ప్రధానోపాద్యాయులు పడిదం కట్టస్వామి, ఆర్ పి సునంద, ఎస్‌ఎచ్‌జి మహిళ సంఘ ప్రతినిధులు దేవేంద్ర, భవాని, పార్వతి, రైతు సంఘ అధ్యక్షులు వీరన్న, యువజన కార్యదర్శి వేణు, నవీన్, ఎస్ బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గణేష్, సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్ ముబీన్, సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, పాల్గొన్నారు.

ఆటో ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ నుంచి వెంకటాపురం వెళుతున్న మార్గంలో ఆటో నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. మండలంలోని వెంకటాపురంకు చెందిన వర్రె సహదేవుడు (30) జనవరి 1న మధ్యాహ్నం నెక్కొండలో గుజ్జేటి సురేష్ అతని ఆటో ఎక్కి వెంకటాపురంకి వెళుతుండగా అప్పలరావుపేట గ్రామ శివారులో వెళ్లేసరికి ఆటో డ్రైవర్ ఆటోలో నుండి క్రిందపడి సహదేవుడు తలకు బలమైన గాయం కాగా చికిత్స కోసం ఎంజిఎంకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్టు తెలిఆపరు. మృతుని భార్య వర్రె సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

IN THE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
O.S.NO. 728 OF 2021

Between:
Canara Bank, Kakatiya Colony branch, Hanamkonda, represented by it's GPA Holder, Branch Manager ....Plaintiff.

And

Sri. Arukala. Rajesh ...Defendant.

D.Sri. Arukala. Rajesh, S/o. Yadagiri, R/o. H.No. 11-16-109, Kashibugga, Warangal.

Please take summons that the above suit is posted to 26-03-2025 for your appearance. You are hereby summoned to appear before the above Hon'ble Court on 26-03-2025 by 10.30 A.M. in person or through an Advocate to answer the claim, failing which the matter will be heard and decided in your absence.

(By order of the Hon'ble Court)
BH.NAGESWARA RAO
Advocate
16-4-1114, Shivanagar, Warangal.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT WARANGAL
O.S.NO. 437 OF 2024

Between :-
Mendu Satyanarayana and others ...Plaintiffs

And

The State of Telangana, through District Collector, Warangal and others ...Defendants

NOTICE

D4. To whom so ever it may concern

పైన తెలిపిన దావాలో వాదులు తమ వారసత్వము కొరకై Declartion Suit వేసి యున్నారు. అట్టి పై దావా దివి. 24-1-2025 రోజు నాటికి వాయిదా వేసియున్నారు. పై దావాలో ఎవరికేమైనను అభ్యంతరములున్నను దివి. 24-1-2025 రోజున ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయముగా కాని లేదా మీ యొక్క వకీలు ద్వారా కాని హాజరుగా యుండి దావా క్లేయిమ్‌కు మీరు జవాబు ఇచ్చుకోగలరు. లేనిచో పై దావా మీ పరోక్షము విచారించబడును.

// కోర్టు వారి అనుమతితో //
ఇట్లు
పొదాల సుదర్శన్
అడ్వకేట్
ఇ.నెం.11-18-652, వివేకానంద కాలనీ
కాశీబుగ్గ , వరంగల్

దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO. 23 / 2023

పందీటీ రాహేలమ్మ మరియు ఇతరులు
(13 మంది) ...పిటీషనర్స్ / వాదులు
వర్సెస్
చింతా ఆశీర్వాదం మరియు ఇతరులు(ఇద్దరు) ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
చింతా ఆశీర్వాదం (తండ్రి:కొమరయ్య)
పాస్టర్, వయస్సు : 67 సం॥లు,
నివాసం : సీతాతండ గ్రామము,
రాజవరం మండలం, ఉమ్మడి వరంగల్ జిల్లా,
తెలంగాణ రాష్ట్రం

పై నెంబరు దావాలోని వాదులు షెడ్యూలు దాఖలా ఆస్తిని డిక్లరేషన్ మరియు ఇన్‌జెంక్షన్ కొరకు పై నెంబరు దావా ప్రతివాదులపై దావా వేయగా, పై కోర్టు వారు మొదటి ప్రతివాదికి సమన్లు జారీ చేయగా, మొదటి ప్రతివాది నోటీసు నిమిత్తం 07-01-2025న వాయిదా వేసియున్నారు.

కనుక ఆ రోజున ఉదయం గం॥ 10.30 ని॥కు పైన తెలిపిన కోర్టులో మొదటి ప్రతివాది అయిన నీవు స్వయముగా కానీ, లేదా వకీల్ ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
ఇట్లు
శ్రీ టి.వెలుగొండయ్య,
శ్రీ యం.శ్రీను,
వాదులు తరపు అడ్వకేట్స్, మార్కాపురం
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం
సెల్ : 996328757, 9010500785

దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.NO. 777 / 2023
IN
O.S.NO. 23 / 2023

పందీటీ రాహేలమ్మ మరియు ఇతరులు
(13 మంది) ...పిటీషనర్స్ / వాదులు
వర్సెస్
చింతా ఆశీర్వాదం మరియు ఇతరులు(ఇద్దరు) ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
చింతా ఆశీర్వాదం (తండ్రి:కొమరయ్య)
పాస్టర్, వయస్సు : 67 సం॥లు,
నివాసం : సీతాతండ గ్రామము,
రాజవరం మండలం, ఉమ్మడి వరంగల్ జిల్లా,
తెలంగాణ రాష్ట్రం

పై నెంబరు **I.A.777/2023 in O.S.No.23/2023** లోని పిటీషనర్స్/వాదులు పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని డిక్లరేషన్ మరియు ఇన్‌జెంక్షన్ కొరకు పై నెంబరు పిటీషన్‌ను దావాలోని రెస్పాండెంట్స్ / ప్రతివాదులపై పిటీషన్ / దావా వేయగా, పై కోర్టువారు మొదటి రెస్పాండెంట్ / ప్రతివాదికి నోటీసులు జారీ చేయగా, మొదటి రెస్పాండెంట్ / ప్రతివాది నోటీసు నిమిత్తం **07-01-2025** న వాయిదా వేసియున్నారు.

కనుక ఆ రోజున ఉదయం గం॥ 10.30 ని॥కు పైన తెలిపిన కోర్టులో మొదటి పిటీషనర్/ప్రతివాది అయిన నీవు స్వయముగా కానీ, లేదా వకీల్ ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
ఇట్లు
శ్రీ టి.వెలుగొండయ్య,
శ్రీ యం.శ్రీను,
వాదులు తరపు అడ్వకేట్స్, మార్కాపురం
ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం
సెల్ : 996328757, 9010500785

జీవంజీ దీప్తికి ప్రశంసల వెల్లువ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని కల్లెడకు చెందిన పారిస్ పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన పారా అథ్లెట్ జీవంజి దీప్తికి అర్జున అవార్డు వరించింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు,పలువురు ప్రముఖులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. జీవంజీ దీప్తికి ప్రశంసలు వెలువెత్తుతున్నాయి. ఈ నెల 17వ తేదీన రాష్ట్రపతి ద్రౌపదిముర్ము చేతుల మీదుగా అర్జున అవార్డును జీవాంజి దీప్తి అందుకోనున్నారు.



విద్యార్థినులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలను కైవసం చేసుకోవాలని పర్వతగిరి తహసీల్దార్ టి వెంకటస్వామి అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం విద్యార్థినులకు జెఈఈ మెయిన్స్, అడ్వాన్సడ్ స్టడీ మెటీరియల్ బుక్స్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం తహసీల్దార్ వెంకటస్వామి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని లక్ష్య సాధన కోసం కృషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. అపర్ణ, జూనియర్ లెక్చరర్స్ జోత్స్న, ప్రవళిక, పూజ, ఉపాధ్యాయులు రజిని, కవిత, లైబ్రేరియన్ వీణ విద్యార్థినులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే నాగరాజుకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును గురువారం మండలంలోని ఏనుగల్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట డివిజన్ మహిళా సీనియర్ నాయకురాలు తొర్రి పద్మకుమార్‌యాదవ్ హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ముదిరాజ్‌లు ఐక్యతగా ఉండాలి

-మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్

-చాగంటి వీరయ్య కు నివాళులు

నవతెలంగాణ-ఖానాపురం

ముదిరాజులందరూ ఐక్యతగా ఉండాలని, వారి కుటుంబాలకు మెపా అండగా ఉంటుందని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు బుధరావుపేట గ్రామంలో ఇటీవల ఆరోగ్యంతో మరణించిన చాగంటి వీరయ్య ముదిరాజ్ కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముదిరాజ్ కుటుంబాలకు మెపా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ముదిరాజులందరూ ఐక్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆయన ఆత్మకు శాంతి శాంతి చేకూ రాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో అల్లాడి అజయ్ ముదిరాజ్, చాగంటి సురేష్-అరుణ, చాగంటి అశోక్-స్వరూప, పూలమ్మ, శిరీషతో పాటు బుదరావుపేట గ్రామ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
O.S. NO. 4011 OF 2022

Between:
Canara Bank, Kakatiya Colony Branch, Hanamkonda, Rep. by its GPA Holder ...Plaintiff

And

Naseema Mahila Podupu Sangham rep. by its President Jannu. Prashanthi and others ...Defendant

D.4. Smt. Khammam.Bujjamma, W/o. Ilaiah, R/o. H.No.22-5-42, Deshaipet, Warangal.
D.5.Smt. Sheem Sulthana, W/o. Abdul, R/o.H.No.17-8100-2, Reddy Chowk Mohalla, Urus, Kareemabad, Warangal.
D.6. Smt.Kola.Muthamma, W/o. Somaiah, R/o. H.No.22-6-136, Deshaipet, Warangal.
D.7. Smt. Farida.W/o. Mohd Aleem, R/o. H.No.22-2-115, Deshaipet, Warangal.
D.9. Smt. Perumalla.Deena W/o. Kumaraswamy, R/o.H.No.APHB 34 Keerthinagar, Gorrekunta, Warangal.
D.10. Khammam.Nagamani D/o. Tajesh, R/o. H.No. 22-5-42, Deshaipet, Warangal.
D.11. Smt. Ishrath W/o. Mohd Afsarddin,R/o. H.No.11-23-1739, L.B.Nagar, Warangal.

Please take summons that the above suit is posted to 23-01-2025 for your appearance. You are hereby summoned to appear before the above Hon'ble Court on 23-01-2025 by 10.30 A.M. in person or through an Advocate to answer the claim, failing which the matter will be heard and decided in your absence.

(By order of the Hon'ble Court)
BH. NAGESWARA RAO
Advocate
16-4-1114, Shivanagar, Warangal.

దీప్తి జివాంజికి అర్జున అవార్డుపై మంత్రి సురేఖ హర్షం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పారిస్‌లో జరిగిన పారాలింపిక్స్‌లో 400 మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించి దేశ కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన ఓరుగల్లు ముద్దుబిడ్డ, పారా అథ్లెట్ దీప్తి జీవాంజికి కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డు ప్రకటించడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. మానసిక సామర్థ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ, కృంగిపోకుండా విధినిఎదిరించి తన శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటిన అథ్లెట్ దీప్తి జీవాంజి ప్రస్థానం ఎందరికో స్ఫూర్తినిచ్చిందని మంత్రి సురేఖ అన్నారు. దీప్తి జీవాంజికి తమ సహకారం ఎల్లవేళలా వుంటుందని మంత్రి తెలిపారు. దీప్తి మరెన్నో కీర్తి శిఖరాలను అధిరోహించాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడారంగంలో అత్యున్నతంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నదని మంత్రి సురేఖ తెలిపారు. త్వ రలోనే అత్యుత్తమ క్రీడాపాలసీని తీసుకువచ్చి దేశంలోనే క్రీడల రాజధానికిగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

జీవాంజి దీప్తికి ఎమ్మెల్యే నాగరాజు శుభాకాంక్షలు

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన క్రీడా పురస్కారాలలో వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడకు చెందిన పారా అథ్లెట్ జీవంజి దీప్తిని కేంద్ర క్రీడల శాఖ అర్జున అవార్డుకు ఎంపిక చేసిన సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఉమ్మడి వరంగల్ జిల్లా పక్షాన, వర్ధన్నపేట నియోజకవర్గం పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కాజీపేట్ మండల విద్యా వనరుల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను కాజీపేట మండల విద్యాశాఖ అధికారి బి.మనోజ్ కుమార్ గురువారం ఆవిష్కరించారు.ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి కే.సదానందం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిరంతరం ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తుందని,దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుకునేందుకు పోరాటాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచుకాల లింగారావు, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ బి.బ్రహ్మచారి, మండల అధ్యక్షులు వి రాజేంద్రప్రసాద్, నర్సయ్య, అష్రాఫ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఐనవోలు



ఐనవోలు మండల కేంద్రంలో శతనాల పుష్పలత, బరిగెల రత్నం, కత్తు ల నాగలక్ష్మి, మండలపరిధిలోని లక్ష్మీపురంలో రాజారపు మల్లయ్యలు అనారోగ్యంతో మృతిచెందగా గురువారం ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు వారి నివాసానికి వెళ్లి మృతదేహాలపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం పున్నెల్ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జిల్లా గోపి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో మడికొండ మాజీ కార్పొరేటర్ తోట్ల రాజు, మండల అధ్యక్షుడు సమ్మెట్ట మహేందర్ గౌడ్, రాయపురం సాంబయ్య, నకరకంటి మోహన్, మాజీ ఎంపిటిసి మధు, మండల మహిళ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, యాకర సాంబయ్య, కొత్తూరి సునీల్, బరిగెల భాస్కర్, ఇల్లందుల సారయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షాన బీఆర్ఎస్ లీగల్‌సెల్ పోరాటం

- మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ పోరాడుతుంది మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో గురువారం పార్టీ లీగల్‌సెల్ నూతన సంవత్సర పోస్టర్‌ను, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలో పార్టీని, పార్టీ శ్రేణుల్ని అక్రమ కేసుల నుంచి కాపాడడంలో లీగల్ సెల్ ఎంతో కృషి చేసిందని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ లీగల్ సెల్ ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. పేద ప్రజల పక్షాన ప్రభుత్వం పై పోరాడడంలో లీగల్ సెల్ ముందుంటుందని సమర్థవంతమైన అడ్వకేట్లు లీగల్ సెల్ ను ముందుండి నడపడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా లీగల్ సెల్ సభ్యులను ఆయన అభినందించి వారు చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు వినోద్ కుమార్, కమిటీ సభ్యులు శివరాజ్, జనార్దన్ గౌడ్, శ్రీరామ్ కిరణ్, రవి, వేణు పటేల్, శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులు పులి రజనీకాంత్, వెంకన్న, నయీముద్దీన్, వెంకటేశ్వర్లు, సారంగపాణి, కుసుమ లక్ష్మీనారాయణ, జానకి రాములు, రమేష్, సుంచు కృష్ణ, రమేష్ పాల్గొన్నారు.

డీజిల్ లోకోషెడ్‌లో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



డీజిల్ లోకోషెడ్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు కామ్రేడ్ జానిమియా ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఉదయం గేటు వద్ద షెడ్ కార్మికులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ డీఎంఈ హాజరై మజ్దూర్ యూనియన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. మజ్దూర్ యూనియన్ ఆఫీస్ బేరర్లు ఆఫీసర్లందరికి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి పాక వేదప్రకాష్, ట్రెజరర్ గిరిమిట్ల రాజేశ్వర్‌రావు, ఆఫీస్ బేరర్లు తిరుపతి, వి.యాదగిరి, జి.నాగరాజు, ఏ.యాగగిరి, ఏ.సత్యనారాయణ, ఆర్.నరేష్ యాదవ్, కమిటీ సభ్యులు ఎస్.శ్రీనివాస్, పాక రవి, రాజు, రవీందర్, యూత్ సభ్యులు రవికిరణ్, శివప్రసాద్, జయకష్ణ, పర్వేజ్, మహిళలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సెప్టిక్‌ట్యాంక్‌లో పడి వాచ్‌మెన్ మృతి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రమాదవశాత్తు సెప్టిక్ ట్యాంక్‌లో పడి వాచ్‌మెన్ మృతి చెందిన సంఘటన కాజీపేట మండలం భట్టుపల్లిలో జరిగింది. మడికొండ సీఐ పుల్యాల కిషన్ తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా జంగాలపల్లికి చెందిన కేతిరి ఉప్పలయ్య భట్టుపల్లిలో బండారి మనోజ్‌కుమార్ నూతనంగా చేపట్టిన ఇంటి నిర్మాణానికి వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఈక్రమంలో మంగళవారం రాత్రి ఉప్పలయ్య ప్రమాదవశాత్తు అదేఇంటిసెప్టిక్‌ట్యాంక్‌లో పడిపోయాడు. ఇంటి యజమాని బుధవారం తెల్ల వారుజామున వాచ్‌మెన్ ఉప్పల య్యకు పలుమార్లు ఫోను చేయగా స్పందించకపోవడంతో ఇంటి వద్దకు రాగా ఉప్పలయ్య సెప్టిక్ ట్యాంక్‌లో శవమై కనిపించా డు. మృతుడి కుమార్తె స్వప్న ఫి ర్యాదు మేరకు కేసునమోదు చేసు కుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

విద్యారంగం అభివృద్ధికి టీఎస్‌యూటీఎఫ్ కృషి : ఎమ్మెల్యే నాయిని

నవతెలంగాణ-సుబేదారి



విద్యారంగం అభివద్ధికి టీఎస్ యుటిఎఫ్ కషి చేస్తుందని, టీఎస్ యుటిఎఫ్ డైరీ ఆవిష్కరణలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో, విద్యారంగం పరిరక్షణలో టీఎస్‌యుటిఎఫ్ ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో టిఎస్ యుటిఎఫ్ డైరీ, వాల్ కేలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నా యిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగం పరిరక్షణకు, పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయులు ఎంతో కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు డి.కిరణ్‌కుమార్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, హనుమకొండ జిల్లా కార్యదర్శులు సిహెచ్.లింగారావు, సిఎస్ఆర్ మల్లిక్, కే.మోజెస్, పి.చంద్రయ్య, ఎం.ప్రసన్నానంద్, కే.సదానందం, ఆడిట్ కమిటీ సభ్యులు బ్రహ్మచారి, బాధ్యులు సుదర్శన్, రామ్మోహన చారి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి : మంత్రి పొన్నం



నవతెలంగాణ ఎల్కతుర్తి / భీమదేవరపల్లి

కాంగ్రెస్‌పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేస్తూ ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని రవాణాశాఖ, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలను ప్రతీ ఇంటికి చేర్చాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్, ఆర్టీసీ లో మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, సన్నవడ్లకు రూ.500లు బోనస్ ఇచ్చామన్నారు. విద్యార్థుల డైట్‌చార్జీలు పెంచామని ఈ సంక్రాంతి పండుగకు రైతుభరోసా అందజేస్తామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లసర్వే గ్రామాల్లో జరుగుతుందని ఇళ్ల కేటాయింపులో ఎవరిప్రమేయం ఉండదని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం త్వరలోనే కొత్త రేషన్ కార్డులు అందిస్తామన్నారు.

హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల గౌరవాన్ని పెంపొందిస్తా మీ గ్రామాల్లో ఉన్న అన్ని సమస్యలు పరిష్కారం చేస్తానన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బంది ఉన్నప్పటికీ రుణమాఫీ అమలుతోపాటు 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.

కాంగ్రెస్ నేతలు గ్రామాల్లో ప్రజలకు మార్గదర్శకత్వం చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేవారు నిత్యం ప్రజల్లో ఉండాలని, మీరు కష్టపడండి మీ వెనకాల నేనుంటానని హామీఇచ్చారు. పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు అవే వస్తాయని ప్రతీ ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు.ఎల్కతుర్తికి దేవాదుల నీళ్లు తీసుకొచ్చి సాగు నీరు అందిస్తామన్నారు.

ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, మాజీ అధ్యక్షులు, సుకినే సంతాజి, నాయకులు గొర్రె మహేందర్, అశోక్‌రెడ్డి, గోలి రాజేశ్వరరావు, యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులున్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకువెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని ముల్కనూర్‌లో కార్యకర్తల సమావేశంలో మంత్రి గురువారం మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. ఇచ్చిన హామీల మేరకు మిగతా సంక్షేమ పథకాలు దశలవారీగా అమలు చేస్తామని పేర్కొన్నారు. రూ.2లక్షల రుణమాఫీతో పాటు రూ.2లక్షల పైగా ఉన్నవారికి కూడా రూ.2లక్షల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వంకసరత్తు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం రూ.1 లక్ష రుణమాఫీ చేయడానికి ఐదేళ్ల సమయం తీసుకుంటే ప్రస్తుత ప్రజా ప్రభుత్వం సంవత్సరంలోపే రూ.2లక్షల రుణమాఫీ చేసి నిరూపించిందన్నారు. కొద్ది రోజుల్లోనే గౌరవెల్లి ప్రాజెక్టు పనులు త్వరితగదని చేపట్టేందుకు చర్యలు చేపడుతు న్నామని తెలిపారు. కాలువలు తీసేందుకు రైతులు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి



నవతెలంగాణ-సుబేదారి

స్వయం సహాయక సంఘాలు ప్రోత్సహించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తగు సహకారం అందించడం జరుగుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం హనుమకొండ కలెక్టర్ సమావేశ మందిరంలో వరంగల్ ,హనుమకొండ జిల్లాకలెక్టర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం అభివద్ధిలో భాగంగా నియోజకవర్గంలో పాలసేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయటం, మహిళా సంఘాల ద్వారా ఒక మెగావాట్ సోలార్ విద్యుత్ కేంద్రాలను గుర్తించడం, మరియు ప్రతి మండలంలో 350మంది గుర్తించి వారికి టైలరింగ్ తర్ఫీదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వీటికి ఉయ్ (ఉమన్ ఇంటర్ పెన్యూర్) సహకారం అందిస్తుందని తెలిపారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల ద్వారా చేసిన ఉత్పత్తులు వస్తువులకు దేశీయ మరియు విదేశీ మార్కెట్లో నిక్రయించే విధంగా చర్యలు చేపడితే మంచి ఫలితాలను సాధించవచ్చని ఆయన అన్నారు. ఇదే దిశలో నేడు వారు చేస్తున్న ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ప్రోత్సాహం లభిస్తుందని ఆయన తెలిపారు. వారు తయారు చేసిన ఉత్పత్తులను మరింత మెరుగు దిద్దే విధంగా మెరుగైన శిక్షణ ఇచ్చే విధంగా డిఆర్‌డిఏ మెప్మా మరియు పరిశ్రమల శాఖ తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. విదేశీ మార్కెట్లో ఉత్పత్తులు విక్రయించడం విక్రయించే విధంగా చర్యలకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ మార్కెట్ డిమాండ్ మేరకు వస్తువులు తయారు చేసే విధంగా వారికి స్కైపుణ్యాలతో కూడిన శిక్షణ ఇవ్వాలని తద్వారా వారి ఆర్థికంగా ఎదగడానికి దోహదపడగలరని అభిలాషించారు. ఉయ్ హబ్ సీఈఓ సీత మాట్లాడుతూ మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఉయ్ హబ్ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. మహిళలు ఇప్పుడు చేస్తున్న వ్యాపారాల అభివద్ధికి తోడ్పడటం, కొత్త రంగాలలో గుర్తించి వాటికి సంబంధించి తర్ఫీదు ఇచ్చి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి, డిఆర్ఓ గణేష్, హనుమకొండ ఆర్‌డిఓ నారాయణ, హనుమకొండ డిఆర్‌డిఓ శ్రీను, వరంగల్ డిఆర్‌డిఓ కౌసల్యదేవి, తహశీల్దార్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీల ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-నయీంనగర్

సివిల్ సప్లై హమాలీల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం ప్రకారం జీవో విడుదల చేసి, పెరిగిన రేట్లు 2024 జనవరి నుంచి సంవత్సర కాలం ఏరియర్స్ చెల్లించాలని, తక్షణమే ప్రభుత్వం వీరి డిమాండ్లను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, ఆల్‌హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంబేద్కర్ భవనం పక్కన ఉన్న సివిల్ సప్లై గోదాం వద్ద గురువారం కార్మికుల సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్‌సప్లై, జీసీసీ హమాలీల కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్‌తో ముగిసిందని 2024,2025 నూతన రేట్ల ఒప్పందాన్ని కోసం హమాలీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అనేక దఫాలుగా విన్నవించిన నేపథ్యంలో నూతనరేట్లు, ఇతర సమస్యల పరిష్కారానికి 10నెలల తర్వాత 2024 అక్టోబర్ 3న అన్ని కార్మిక సంఘాల సమక్షంలో చర్చలు జరిపి ఎగుమతి దిగుమతి నూతన రేట్లు ప్రస్తుతం ఉన్న రూ.26 ల నుండి రూ.29లుగా అనగా రూ.3లు పెంచారన్నారు. ఈ పెరిగిన రేట్లు 2024 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియర్స్‌తో సహా చెల్లిస్తామని, మహిళా కార్మికులకు గోధుమల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం ఇస్తున్నా వేతనంపైన రూ.1000 అదనంగా పెంచుతామని, బోనస్ రూ.6,500 నుండి రూ.7500లకు, యూనిఫామ్ స్టిచ్చింగ్‌చార్జి రూ.1300లు నుండి రూ.1600ల వరకు, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీట్ బాక్స్‌కి రూ.800 నుండి రూ.900 వరకు సివిల్ సప్లై హమాలీల వలే జీసీసీ హమాలీలకు పీఎఫ్ సౌకర్యం కల్పించి ఇతర సమస్యల పరిష్కరిస్తామని కమిషనర్, సంబంధిత అధికారులు అంగీకరించారన్నారు.



పై హామీలన్నీ వారం రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన సివిల్ సప్లై అధికారులు మూడునెలలు గడిచినా ఒప్పందంప్రకారం నేటికీ కనీసం జీవో విడుదల చేయలేదని గత ఒప్పందాల సందర్భంలో చర్చలుజరిగిన తర్వాత జీవో విడుదల చేసి వెంటనే పెరిగిన రేట్ల ప్రకారం ఏరియర్స్ అందించేవారని కానీ గత ఒప్పందాలకు భిన్నంగా ఏడాది గడిచినా నేటికి హమాలీల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం హమాలీలను ఆర్థికపరంగా నష్టపరచడమే తప్ప మరొకటికాదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనియెడల ఈ సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో హమాలీ మేస్త్రి కుక్కల మల్లయ్య, రాజబోయిన కోటి, ఆకుల సుధాకర్, కన్నబోయిన కుమార్, కట్టయ్య, కొలుపుల బిక్షపతి పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి చైర్మన్ జంగా శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో 2025 నూతన సంవ త్సరం సందర్భంగా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డిని గురువారం తెలంగాణ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ ఆయిల్ ఫెడ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



తెలంగాణ ఆయిల్ ఫెడ్-2025 నూతన సంవత్సరం క్యాలెండర్ గురువారం సచివాలయంలో మంత్రి తుమ్మల ఛాంబర్‌లో తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ రాష్ట్రంలో ఆయిల్ పాం తోటలను విస్తరణ పెంచాలని రైతును రాజును చేసేందుకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆయిల్ పాం రైతుల సమస్యల పరిష్కారానికి ఆయిల్ ఫెడ్ సిబ్బంది నిరంతరం రైతులతో మెరుగైన సంబంధాలు ఏర్పర్చుకోవాలని మంత్రి, చైర్మన్ అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆయిల్‌ఫెడ్ ప్రతినిధులు ఎండి.హస్మిన్ భాషా, జనరల్ మెనేజర్ సుధాకర్‌రెడ్డి, మెనేజర్లు శ్రీకాంత్‌రెడ్డి, తిరుమలేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో మరింత ముందుకు వెళతాం

- ఎన్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి
- ఎన్‌పీడీసీఎల్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

సంస్థను ప్రగతిపథంలో మరింత ముందుకు తీసుకువెళ్లి ఆదర్శంగా నిలిపేందుకు కృషిచేస్తామని టీజీఎస్‌పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. గురువారం నక్కలగుట్టలోని ఎన్‌పీడీసీఎల్ విద్యుత్‌భవన్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సరం సందర్భంగా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్‌రెడ్డి, ఇంచార్జ్ డైరెక్టర్లు బి.అశోక్‌కుమార్, టీ.సదర్‌లాల్, వి.తిరుపతి రెడ్డి, టి.మధుసూదన్, సివిఓ బి.జనార్దన్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను పూల బోకేను అందజేస్తు తెలిపారు. అనంతరం సీఈలు, జీ.యంలు, ఉద్యోగస్తులు అన్ని ఉద్యోగసంఘ నాయకులు, ట్రేడ్ యూనియన్లు, అసోసియేషన్ నాయకులు సిబ్బంది పూల బోకేలు, పూలమొక్కలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా సీఎండీ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగస్తులం దరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులను గౌరవించడం వారి సమస్యలను పరిష్కరించడం, ఏటిసి నష్టాలను తగ్గించాలని కోరారు. నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవాలని, విద్యుత్ భద్రతా సూచనలు ఉద్యోగస్తులు, వినియోగదారులు విధిగా పాటిస్తూ విద్యుత్ ప్రమాదాలను నివారించాలన్నారు. అంతర్గత సామర్థ్యాన్ని పెంచాలన్నారు. నిబ ద్ధత, నిజాయితీ, సమర్థత, సమగ్రత ప్రతిఉద్యోగి అలవరుచుకొని కంపెనీని మరింత ఉన్నత శిఖరాల ను అధిరోహించేల కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన టీఎన్‌జీఓస్

నవతెలంగాణ-సుబేదారి



హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యను హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది. నూతన సంవత్సర సందర్భంగా కలెక్టర్ తో కేక్ కట్ చేయించి స్కూల్ పిల్లలకు ఉపయోగపడే విధంగా నోట్ బుక్స్ అందజేయడం జరిగింది.అనంతరం కలెక్టర్ తో టిఎన్జీవో హన్మకొండ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ చేయించడం జరిగింది.కలెక్టర్ మాట్లాడుతూ హన్మకొండ జిల్లా ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లాలోని ఉద్యోగులందరూ హనుమకొండ జిల్లా అభివద్ధికి సంక్షేమానికి కృషి చేయాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నూతన సంవత్సరంలో ఉద్యోగులు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అందరికి మంచి జరగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, రాష్ట్రనేతలు రామునాయక్, లక్ష్మీ ప్రసాద్, జిల్లానేతలు సురేష్, రాజమౌళి, గౌతమ్, రాజేశ్వర్ రెడ్డి, భరత్, రాజ్యలక్ష్మి, పావని, యమున, శ్రీలత, సరస్వతి, అనూప్, ప్రణయ్, పథ్వి, శ్రీనివాస్, మెహబూబ్, సుధాకర్, నాగారాణి తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత మాసోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-హసన్‌పర్తి

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం హనుమకొండ ఉప రవాణా కమీషనర్ పుప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రవాణ శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా మినిస్టర్ క్యాంపు ఆఫీసులో గోడ పత్రికకు ఆవిష్కరించారు.అనంతరం జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ కార్యాలయాలలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, ఉప రవాణా కమిషనర్ డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల తొమ్మిది అంశాలపై రూపొందించిన హనుమకొండ జిల్లాకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ రోడ్డు భారత మాసోత్సవాల నినాదం పర్వా అంటే భద్రత. మన జిల్లాలో రోడ్డు భద్రతపై ప్రమాదాలకు ఎక్కువ కారణాలైన అతి వేగం, మద్యం తాగి వాహనం నడపటం, దష్టి మరల్చి డ్రైవింగ్ చేయడం, ఆలసట వల్ల, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంగన, ప్రమాదకరమైన డ్రైవింగ్, డిఫెన్సింగ్ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ ధరించడం వంటి తొమ్మిది అంశాలపైన ప్రజలలో అవఘహన కల్పించి, వాటిని కచ్చితంగా పాటించాలని ఉప రవాణా కమిషనర్ డాక్టర్ శ్రీనివాస్ పుప్పాల జిల్లా ప్రజలను కోరారు. మొదటి ఏడు కారణాల వల్ల ప్రమాదాలను నియంత్రించి,అవి జరగకుండా చూడాలని, అందరు ప్రతిజ్ఞ చేసి పాటించాలని కోరారు. ప్రమాదాలు జరగకుండా రక్షణ కొరకు ఎల్లప్పుడు హెల్మెట్, సీటుబెల్ట్ ధరించాలని కోరారు.ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ అడ్మిన్ రవి,ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ఏసీపీ సీసీఆర్‌బీ డేవిడ్‌రాజు, రమేష్‌రాథోడ్, కిషోర్‌బాబు ఎంవీఐలు, ఉదయ్, శ్రావ్య ఏఎంవీఐలు రోడ్డు భద్రత ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరావు, సీతారెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానం చైర్మన్ పదవి స్థానికులకే కేటాయించాలి

- మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్

నవతెలంగాణ-ఐనవోలు



శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం చైర్మన్ పదవిని ఐనవోలు మండలానికి చెందిన వారికే కేటాయించాలని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు మిద్దెపాక రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన శ్రీమల్లికార్జునస్వామి దేవస్థానం చైర్మన్ పదవిని ఐనవోలు మండలానికి చెందిన వారికి కేటాయించడం అనేదిన్యాయం, కానీ రాజకీయ అవసరాల రీత్యా మండల ప్రజలకు అన్యాయం చేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని వారు విమర్శించారు. రాజకీయంలో వారిగొప్పలు నిలబెట్టుకోవ డానికి మండలంలో కాంగ్రెస్‌కు చెందిన ఎంతో మంది నాయకులు కొన్నేళ్లుగా పార్టీని నమ్ముకుని అధికారం వచ్చేంతవరకు కష్టపడిన వారు చాలామంది ఉన్నప్పటికీ వారిని కాదని వారికి అన్యాయం చేసే విధంగా వేరే మండలానికి చెందిన వారికి చైర్మన్ పదవిని కేటాయించడం సరైన పద్ధతి కాదన్నారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-ఆత్మకూరు



గుడుంబాను అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని అరెస్టు చేసినట్లు సీఐ సంతోష్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం బ్రాహ్మణపల్లి- ఆత్మకూరురోడ్డులో నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన మూడు పైడి, టీవీఎస్ వాహనంపై తరలిస్తుండగా అతని పట్టుకోగా 32ప్లాస్టిక్ గుడుంబా కవర్లు, 62 లీటర్లు మొత్తాన్ని స్వాధీనం పరుచుకుని నిందితున్ని అరెస్ట్ చేసి, రిమాండ్ చేసి జ్యుడిషియల్ రిమాండ్ కోసం కోర్టు ముందు హాజరు పరచామని తెలిపారు. నిందితుడిపై గతంలో నాలుగు కేసుల్లో నమోదైనట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ పి. తిరుపతి సిబ్బంది ఉన్నట్లు సిఐ సంతోష్ తెలిపారు.

లూయిస్ బ్రెయిలీ జయంతిని విజయవంతం చేయాలి

జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె చిన్నయ్య



నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 4న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జరిగే లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె.చిన్నయ్య కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని డిడబ్ల్యూఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... యిస్ బ్రెయిలి జన్మదిన వేడుకలు ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ావున, జిల్లాలోని అంధులైన దివ్యాంగులందరు ఉదయం 11 గంటలకు విధిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, షీల్డ్‌లు అందజేత



నవతెలంగాణ-గణపురం

గత నెల 28, 29 తేదీలలో సీఎం కప్-2024 రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలో పాల్గొన్న గణపురం మండలం చెల్పూర్ గ్రామ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జెర్సీలను అందజేశారు. కాగా రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలో క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలు అందించి ప్రోత్సహించిన డీవైఎస్ఓ చిర్ర రఘుకు క్రీడాకారులు ధన్యవాదాలు తెలిపారు. సైక్లింగ్ అసోసియేషన్ కోశాధికారి మల్యాపురం సాంబరాజు ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ చేతుల మీదుగా గురువారం క్రీడాకారులకు ప్రశంసా పత్రం, షీల్డ్ అందించారు. వివిధ విభాగంలో పాల్గొన్న క్రీడాకారులు, చెల్పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పవనసుత, అజయ్, అక్షయ, రవళి, పూజిత, గణపురం ఆదర్శ మోడల్ పాఠశాల విద్యార్థులు పసునుటి అభిరాం, సిద్దార్థను చెల్పూర్ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రతి నాయకుడు, కార్యకర్త.. ప్రజలతో ఉండాలి : మంత్రి సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీలోని ప్రతి నాయకుడు, కార్యకర్త నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పరి ష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా-శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీఎస్ఆర్ గార్డెన్స్‌లో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ సంతాప సభ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరై మాట్లాడారు. స్థానిక నాయకులు కార్యకర్తలు కలిసి ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మన్మోహన్



సింగ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారుల సహాయ సహకారాలతో ముందుకు సాగాలని సూచించారు. అందరము సమి ష్టిగా పని చేస్తేనే స్థానిక సంస్థల్లో పూర్తిస్థాయిలో విజయం సాధిస్తామని సూచించారు. రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, పంట బోనస్ త్వరలో ఇవ్వనున్న రైతు బీమా, ఉచిత గ్యాస్, ఉచిత కరెంటు, ప్రభుత్వ వసతి గృహాలు అంగన్‌వాడీ సెంటర్లను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపు ప్రభుత్వం పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు. రైతులకు 2018 నుండి డిసెంబర్ 9, 2023 వరకు పంట రుణాలు తీసుకున్న వారికి 2 లక్షల పంట రుణమాఫీ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. రైతు భరోసా కూడా నూతన సంవత్సరం సందర్భంగా రైతులకు అందిస్తాం అన్నారు. రైతు కూలీలకు రూ.12000 భరోసా అందిసామన్నారు. ప్రతి ఒక్క పథకం కూడా గడప గడపకు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళిరెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతిని ధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అర్హులకు పథకాలు అందేలా కృషి చేయాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- కాంగ్రెస్ పార్టీ-2025 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-టేకుమట్ల

అర్హులకు పథకాలు అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన కాంగ్రెస్ పార్టీ-2025 క్యాలెండర్‌ను గురువారం సతీష్‌గౌడ్‌తోపాటు కాంగ్రెస్ నాయకులతో కలిసి క్యాంప్ ఆఫీస్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకెళ్లడంలో కోటగిరి సతీష్ గౌడ్, నాయకులు జిల్లాలో ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్‌ను టేకుమట్ల మండలంలోని ఇంటింటికి తీసుకెళ్లడంలో వారు తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. పార్టీ బలోపేతానికి కష్టపడిన ప్రతి కాంగ్రెస్ నాయకుడిని గుర్తుంచుకుంటామని, వారికి సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. ఇదే ఉత్సాహంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజ యానికి కృషి చేయాలని కోరారు. అనంతరం సతీష్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ మండల నాయకులు, చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



భద్రత నియమాలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో రవాణాశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం-2025 గోడ పత్రికను ఆవిష్కరించి జిల్లా కలెక్టర్ మాట్లాడారు. 1.1.2025 నుండి 31.1.2025 వరకు నెల రోజుల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రతా మాసోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి, ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడమే దీని నిదర్శనం అన్నారు. ప్రజలలో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంచడం, పాఠశాలలు, కళాశాలల్లో చిత్రలేఖన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వాహన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సురక్షిత రవాణాపై పల్లె నుంచి పట్టణాలకు రవాణాపై ప్రచార యాత్రలు చేయాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి రవాణాశాఖ అధికారి మహమ్మద్ సంధాని, డిఆర్డీఓ నరేష్, తదితరులు పాల్గొన్నారు.



'జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలి'

నవతెలంగాణ-భూపాలపల్లి

నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలకు సుఖసంతోషాలు వెల్లివిరియా7లని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆకాంక్షించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు జిల్లా కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు లక్ష్యాలను నిర్దేశించుకుని అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమవుతూ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బొకేలు, పుష్పగుచ్చాలకు బదులుగా విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్స్ ఇవ్వాలన్న మేరకు నోట్ పుస్త కాలు, పెన్నులు, పెన్సిళ్లు, పరీక్ష ప్యాడ్స్ అందజేశారు. త్వరలోనే విద్యార్థులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోట్ పుస్తకాలను అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'నూతన సంఘాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి'



నవతెలంగాణ-భూపాలపల్లి

నూతన సంఘాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ సూచించారు. గురువారం ఐడిఓసి సమావేశపు హాలులో సహకార సంఘాల అధ్యక్షులు, సిఈవోలు, బ్యాంకర్లతో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక సహకార సంఘాల ప్రాధాన్యత, వాటి ద్వారా చిన్న, సన్నకారు రైతులకు, చిన్న వ్యాపారస్తులకు ఇతర వర్గాలకు అందిస్తున్న సేవలపై చర్చించారు. రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వాలు నూతన సహకార సంఘాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల పారామీటర్లు మేరకు సలహాలు, సూచనలు స్వీకరించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు తెలిపారు. పలు కీలక సూచనలు, సిఫార్సులు ఇచ్చారని, వాటిని విశ్లేషించి తగిన చర్యలు తీసుకునే విషయమై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సహకార అధికారిని ఆదేశించారు. సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, ఎల్డిఎం తిరుపతి, నాబార్డు ఏజీఎం రవికుమార్, సహకార సంఘాల అధ్యక్షులు, సీఈఓ లు, బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

'భూ నిర్వాసితులకు పరిహారం చెల్లిస్తాం'

నవతెలంగాణ-భూపాలపల్లి

మంచిర్యాల నుండి వరంగల్ వరకు వయా భూపాలపల్లి జిల్లా మీదుగా నిర్మించనున్న జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోయిన రైతులకు ఆర్బిట్రేషన్ ద్వారా పరిహారం చెల్లించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ మంగిలాల్, భూ సేకరణ విభాగం పర్యవేక్షకులు, మురళీధర్, మొగుల్లపల్లి, టేకుమట్ల, చిట్యాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆర్బిట్రేషన్ ద్వారా రైతుల అభీష్టం. మేరకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆర్బిట్రేషన్ ద్వారా సంబంధిత రైతులకు పరిహారం చెల్లింపునకు జాతీయ రహదారుల శాఖ ద్వారా నిధులు మంజూరు అయ్యాయని, ఆర్డిఓ ద్వారా చెల్లింపు చేయనున్నట్లు తెలిపారు. అభ్యంతరాలున్న రైతులు జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు చేయాలని సూచించారు. ఇతర గ్రామాల రైతులతో సమావేశమై పరిహారపు ధర నిర్ణయించనున్నట్లు పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

అన్ని గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. పలు అభివద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ శాఖల అధికారులతో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా మైలారం గ్రామంలో రూ.37.72లక్షల ఎస్డీఆర్ నిధులతో ఎస్ఆర్ఎస్పి - 34ఆర్ కాలువ శాశ్వత మరమ్మతు పనులను ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో రూ.8 లక్షలతో నూతనంగా నిర్మించనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బుర్రకాయలగూడెంలో రూ.10 లక్షలతో కొత్తగా నిర్మించిన జీపీ బిల్డింగ్‌ను ప్రారం



భించారు. అనంతరం గణపురంలో రూ.20 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీతారాంపూర్‌లో రూ.20లక్షలతో నూతన గ్రామ పంచాయతీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షలతో ధర్మారావుపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బస్వరాజుపల్లిలో రూ.10 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చివరగా, చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలో రూ.5 లక్షలతో ఈద్గాలో సీసీ ఫ్లోరింగ్, రూ.5 లక్షలతో ఆర్అండ్‌బీ రోడ్డు నుండి పెద్దమ్మ తల్లి దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతారాంపూర్‌లో మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కషి చేస్తోందని అన్నారు. సదరు గుత్తేదారులు నాణ్యతతో కూడిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణస్వామి, ఎంపీడీవో భాస్కర్, పీఆర్ ఏఈ నరేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు కుమార్ యాదవ్, గండ్ర సత్యనారాయణరెడ్డి సేన నాయకులు మోటపోతుల శివశంకర్‌గౌడ్, దేవేందర్‌గౌడ్, రాజమౌళి, శంకర్, చోటేమియా, ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు



తునికాకు యూనిట్ల రద్దు దుర్మార్గమైన చర్య

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

తునికాకు యూనిట్ల రద్దు దుర్మార్గమైన చర్య అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని పస్రా గ్రామంలో పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శివర్గ సమావేశం కొప్పుల రఘుపతి అధ్యక్షతన జరిగింది. రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలో 300 యూనిట్ల తునికాకు టెండర్లు కేంద్రం బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ ప్రమాదం తెలంగాణకు ములుగు జిల్లాకు ఉందని అన్నారు. అందుకే తెలంగాణలో వెంటనే తునికాకు టెండర్లు పిలవాలని అన్నారు. తునికాకు అనేది గిరిజనులకు, పేద ప్రజలకు ఒక పంట లాంటిదని, సంవత్సర ఆదాయ వనరు అన్నారు. కానీ కేంద్రం బడా పెట్టుబడిదారుల కోసం అడవిలో యురేనియం తవ్వకాల కోసం, అటవీ సంపదలను పెట్టుబడి దారులకు దారాదత్తం చేయడంలో భాగంగానే తునికాకు యూనిట్లను రద్దు చేస్తుందని అన్నారు. ఇప్పటికే కోట్ల రూపాయల తునికాకు బోనస్ ప్రజలకు చెల్లించకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని అన్నారు. బకాయి తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కష్ణారెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, రత్నం రాజేందర్, పొడిల్ల చిట్టిబాబు, ఎండీ దావూద్, గ్యానం వాసు, తదితరులు పాల్గొన్నారు.

మోడీ విధానాలతో ఆర్థిక వ్యవస్థకు నష్టం

- రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్రంలో మోడీ విధానాలతో ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లుతుందని రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. గురువారం సీపీఐ(ఎం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమురయ్య హాలులో 2 నుంచి 6వ తేదీ వరకు జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జె వెంకటేష్‌తో కలిసి సారంపల్లి మల్లారెడ్డి హాజరై శిక్షణా తరగతులను ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా రష్యా, ఉక్రెయిన్, ఇజ్రాయిల్, పాలెస్తీనా, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం ప్రపంచ అశాంతికి, ఆర్థిక వ్యవస్థ తిరోగమనానికి కారణమవుతుందన్నారు. దేశాల ఆర్థిక పురోగతిని పెంపొందించేందుకు కమ్యూనిస్టు పార్టీలు



వాటి పాత్రను కొనసాగిస్తున్నాయన్నారు. మోడీ విధానాల వల్ల రూపాయి విలువ ఇప్పటికే 85శాతం తగ్గిందని, దేశంలో 16శాతం నిరుద్యోగం పెరిగిందన్నారు. దేశంలో మోడీ వచ్చిన తర్వాత జీఎస్టీ నోట్ల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలు, ఒకే దేశం ఒకే ఎన్నిక జమిలి ఎన్నికలు, నూతన విద్యా విధానం, విద్యుత్ చట్టం-2003 సవరణ, గవర్నర్ వ్యవస్థ వల్ల దేశం వెనుకబడి పోయే పరిస్థితి ఉందన్నారు. కార్పొరేట్ల మేలు కోరుతూ బీజేపీ ప్రభుత్వం దాదాపు రూ.20లక్షల కోట్ల రుణాలు రద్దు చేసిందన్నారు. మహిళల రక్షణ, యువకులకు రెండు కోట్ల ఉద్యోగాలు విద్యా విధానంలో మార్పులు పక్కన పెట్టి కార్పొరేట్ల బలోపేతాని వంత పాడుతోందని విమర్శించారు. మతోన్మాద, మనువాద సంస్కృతికి అద్దం పట్టేలా ప్రధాని మోడీ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందన్నారు. ఇప్పటికే రూ.155లక్షల కోట్ల అప్పును ప్రజలపై భారం మోపుతోందని ఆరోపించారు. మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేలా సీపీఐ(ఎం) పోరాటాలను చేస్తుందన్నారు. రానున్న రోజులలో దేశంలో ప్రజలను కాపాడుకునేందుకు కీలకపాత్ర పోషించబోతుందన్నారు. శ్రీలంక, చీలి, బ్రెజిల్, అర్జెంటీనా, నేపాల్ లాంటి దేశాల్లో కమ్యూనిస్టు ప్రభుత్వాలు రావడం ఇందుకు నిదర్శనమన్నారు. భవిష్యత్తు అంతా కమ్యూనిజందేనని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. విద్యాభివద్ధికి పాటుపడాలని, నిరుద్యోగాన్ని రూపుమాపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెన్నూరి రమేష్, గుర్రం దేవేందర్, జిల్లా కమిటీ సభ్యులు సంఘం ప్రీతి, ఆత్కూరి శ్రీకాంత్, గడప శేఖర్, ఆకుదారి రమేష్‌తోపాటు 50 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రతి అక్షరం ప్రజల పక్షమే...

- క్యాలెండర్ ఆవిష్కరణలో మెడికల్ ఆఫీసర్ రంజిత్

నవతెలంగాణ -తాడ్వాయి

వార్తాపత్రికలు ప్రజాపక్షపాతిగా పనిచేయాలని కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రంజిత్ సూచించారు. గురువారం నవ తెలంగాణ 2025 నూతన క్యాలెండర్‌ను కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సిబ్బందితో ఆవిష్కరించి వారు మాట్లాడారు. అనుదినం జనస్వరం వినిపించడానికి పత్రికలు పాటుపడాలని వారన్నారు. ప్రజల సమస్యలను అధికారులకు అందించడానికి, ఇటు అధికారులకు అటు ప్రజలకు మధ్య సమన్వయకర్తగా పత్రికలు ఉన్నప్పుడు నిరుపేదలకు మేలు జరుగుతుందని తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తెస్తూ పరిష్కార దిశగా కషి చేయాలన్నారు. నవతెలంగాణ పత్రిక ప్రజాపక్షమై నిలుస్తుందని అన్నారు. నవతెలంగాణ దినపత్రిక మరింత అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. అనంతరం మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నవతెలంగాణ పాత్రికేయులు తమ్మల సమ్మయ్యగౌడ్, పీహెచ్ఎన్ రాంబాయి, హెచ్ఈఓ సమ్మయ్య, స్టాఫ్ నర్స్ సంతోష్ కుమారి, ఈఎన్ఎంలు రాజేశ్వరి, గంగ, పుష్ప, చంద్రకళ, ఎల్లారీశ్వరి, నవలోక, హెల్త్ అసిస్టెంట్‌లు అనిల్, ముత్తయ్య, ఫార్మాసిస్ట్ శివరంజని, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పత్రికలు పని చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- నవతెలంగాణ 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పత్రికలు పని చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు . గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రముఖ దినపత్రిక నవతెలంగాణ 2025 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యలు అధికారుల ద ష్టికి తీసుక వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నవతెలంగాణ ముందు వరుసలో ఉంటుందని కొనియాడారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని,నవతెలంగాణ పత్రిక ప్రజల మన్ననలు పొందుతూ, మరింత అభివ ద్ధి చెందాలని ఆకాంక్షించారు. పత్రిక యాజమాన్యానికి, జిల్లా విలేకరులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు, పాఠకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, నవతెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్ కుమార్, భూపాలపల్లి టౌన్ రిపోర్టర్ పుల్ల సజన్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన దీక్షను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ళ పట్టాలను లబ్ధిదారులకు అందించకుండా పేదల పట్ల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నేడు భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి చేపడుతున్న దీక్షను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కటకం జనార్దన్ పిలుపునిచ్చారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ.. భూపాలపల్లి భాస్కర్ గడ్డ ప్రాంతంలో నిర్మించిన 416 డబుల్ బెడ్ రూం ఇళ్ళను అర్హులైన పేదవారిని ఎంపిక చేసి కొంతమంది ఇళ్ళ పట్టాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా కొంతమందికి ఇవ్వనున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడం, ప్రభుత్వం మారడంతో ఆ కార్యక్రమం ఆగిపోయిందని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ళ పట్టాలను లబ్ధిదారులకు అందించకుండా నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నేడు చేపట్టే దీక్షను విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం నిరసన దీక్ష స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ నూనె రాజు,సీనియర్ నాయకులు సెగ్గేం సిద్దు,ప్రధాన కార్యదర్శి బిబి చారి,కో ఆప్షన్ సభ్యులు వజ్రమని, పట్టణ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు,గండ్ర యువసేన జిల్లా నాయకులు శ్రీకాంత్ పటేల్, 27 వార్డు అధ్యక్షుడు శేఖర్,శ్రీరామ్ పాల్గొన్నారు.





సమగ్ర శిక్షా ఉద్యోగుల మహా ర్యాలీ

నవతెలంగాణ -ములుగు

ములుగు జిల్లాలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె గురువారం 24వ రోజుకు చేరుకుంది. గురువారం సమ్మెలో భాగంగా మహార్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. సమగ్ర శిక్షా ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేయాలని నినాదాలు చేస్తూ ములుగు జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ధర్నా చౌక్ నుండి ర్యాలీగా బయల్దేరి బస్టాండ్ అక్కడి నుండి ఏరియా హాస్పిటల్ ద్వారా తిరిగి ధర్నా చౌక్‌నకు చేరుకోవడం జరిగింది. ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షురాలు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, బిక్షపతి రాథోడ్, చిరంజీవి, కార్యవర్గ సభ్యులు సుజాత, సమన్వయకర్తలు రాజేశ్వరి, ప్రవీణ్, దేవేందర్, చందన, మమత, సుబ్బారెడ్డి, జయ వసంత లక్ష్మి,రమేష్, తిరుమల, చందన, స్పెషల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

సీఐటీయూ మండల అధ్యక్షులు చిట్టినేని శ్రీను

నవతెలంగాణ -తాడ్వాయి



భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ మండల అధ్యక్షులు చిట్టినేని శ్రీను డిమాండ్ చేశారు. గురువారం కాటాపూర్ ఏరియా భవన నిర్మాణ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం ఎర్రోజు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్టినేని శ్రీను మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కానీ, వారికి ఎటువంటి సౌకర్యాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. వారికి ప్రభుత్వం, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. వారి పిల్లల విద్య కోసం సంక్షేమ పథకాలు భవిష్యత్తు భద్రత కోసం పెన్షన్ వ్యవస్థ ఉండాలన్నారు. కాటాపూర్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు కమ్యూనిటీ హాల్ కట్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కాటాపూర్ ఏరియా కార్యదర్శి కాట నర్సింగరావు, ఉపాధ్యక్షులు కనుమల శ్రీను, మబ్బు నరేష్, ఎట్టి నరేష్, నామాని శంకర్, పర్వతాల క ష?, సురబాక నరేష్, బద్దుల యాకయ్య, నామని సారయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల చేయూత అభినందనీయం : ఎంఈవో



నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలోని యూపీఎస్‌లో అటెండర్‌గా పనిచేస్తున్న కన్నెబోయిన రమేష్ అనారోగ్యంతో 2024 నవంబర్‌లో మృతి చెందడంతో రమేష్ కుటుంబానికి ఉపాధ్యాయులు బాసటగా నిలిచారు. రూ.60 వేల విరాళాలను రమేష్ కుటుంబ సభ్యుల పేరున పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్‌ను గురువారం ఎంఈఓ పోతుగంటి నర్సయ్య రమేష్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పేదరికాన్ని అనుభవిస్తున్న రమేష్ కుటుంబాన్ని ఉపాధ్యాయులు ఆదుకోవడం మానవ సమాజానికే స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు పాయం శోభారాణి, చిదురాల శ్రీనివాస్, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరమల్ల బాబయ్య, చిదురాల రమేష్, పిఆర్టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు బైకానీ వెంకటయ్య, వడ్లకొండ శ్రీనివాస్, డిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎండి షరీఫ్, టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు పోగు వెంకట నరసయ్య, ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షులు తండ మల్లయ్య, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పత్రిక 'నవతెలంగాణ' దినపత్రిక

- క్యాలెండర్ ఆవిష్కరించిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సమస్యలు ఎక్కడ ఉన్నా అక్కడ ప్రజల పక్షాన మాట్లాడే 'నవతెలంగాణ' దిన పత్రిక పేదల పత్రికగా కీర్తించబడుతుందని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా శాఖ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కొనియాడారు. గురువారం ఆయన పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం పక్కనే ఉన్న ఓవేడుకల మందిరంలో కొమ్మూరి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి నవతెలంగాణ-2025 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడంలో 'నవతెలంగాణ' దినపత్రిక సిబ్బంది నిరంతరం కృషి చేస్తూనే ఉంటారన్నారు. రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజాప్రతినిధులకు ప్రజల సమస్యలను పరిష్కరించడంలో దిక్సూచిలా వ్యవహరిసస్తోందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ముందుకు సాగుతూ దినదిన ప్రవర్ధమానంగా విరాజిల్లుతోందన్నారు. ప్రస్తుతం ఉన్న పత్రికారంగం పోటీలో నిలదొక్కుకున్న ఏకైక పత్రిక నవ తెలంగాణ దినపత్రిక అని వివరించారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిరా కృష్ణస్వామి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వంగాల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదపాక రామచంద్రం, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాళ మల్లారెడ్డి, డాక్టర్ రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డితో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆల్‌ఇన్‌వన్ బుక్స్ పంపిణీ



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

లయన్స్ క్లబ్‌ఆఫ్ మిలీనియం జనగామ కోశాధికారి బండ బిక్షపతి ఆధ్వర్యంలో లయన్ జిల్లా పూర్వ గవర్నర్ కన్నా పరశురాములు పుట్టినరోజు సందర్భంగా గురువారం జనగామ మండలం గానుగుపహాడ్‌లో జిల్లా పరిషత్ పాఠశాలలోని 10 వ తరగతి చదువుచున్న 30 మంది విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పూర్వ రీజియన్ చైర్మన్ ఏనుగు నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చేయూతనిచ్చేందుకు తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు రాజేందర్ అధ్యక్షత వహించగా పూర్వ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, క్లబ్ సభ్యులు దాసరి సుమన్, ఉపాధ్యాయులు డి. శ్రీనివాస్, దుర్గాప్రసాద్, లింగారెడ్డి, నీలిమ, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు

ఎంపీ చామలను కలిసిన చిలువేరు అభి గౌడ్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భువనగిరి లోక్ సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని, తెలంగాణ రాష్ట్ర బి.సి కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మీ గారలను గురువారం హైదరాబాదులో ఎన్ ఎస్ యు ఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప విచారణ అందజేశారు. సందర్భంగా వారికి ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కొద్దిసేపు ఇరువురు నేతలతో జిల్లా సమస్యలపై చర్చించారు.

నేడు లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా మహిళ, శిశు సంక్షేమం, దివ్యంగుల సంక్షేమం, వయోవద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 4వ తేదీన లూయిస్ బ్రెయిలీ 216 వ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నందున అంధ దివ్యంగులు తప్పనిసరిగా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాఖ అధికారిణి ఫ్లోరెన్స్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.

కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నర్మెట్ట

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహ్మారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మి నారాయణ గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి ప్రభుత్వ హాస్పిటల్లో ఉన్న బాధితులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్, రాష్ట్ర ఓబిసి సేల్ కార్యదర్శి పరిధుల యాదయ్య గౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చేవుల పర్శరాములు యాదవ్, ఓబిసి సేల్ మండల అధ్యక్షుడు బండి అశోక్, మాజీ ఎంపిటిసి కళ్యాణం మురళి, మండల నాయకులు గొల్లపల్లి బాలచందర్ గౌడ్, గొల్లపల్లి అంజయ్య గౌడ్, మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి.మాజీ అధ్యక్షురాలు మర్కా చంద్రకళ, డీసీసీబీ డైరెక్టర్ కుకట్ల చంద్రమౌళి, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పరిధుల లింగరాజు గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్రనరేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడులింగాల ప్రశాంత్,మంకేన అగిరెడ్డి, భూపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు, జడల రమేష్ గౌడ్, ఎస్టీ సేల్ మండల అధ్యక్షుడు నూనవత్ రాజుకుమర్ నాయక్, చేర్యాల మార్కెట్ డైరెక్టర్ ఎసర్ల అంజయ్య, సోషల్ మీడియా నర్మేట మండల కోఆర్డినేటర్ ముక్కేర రాజేష్, వాడపల్లి రాజు, మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌మండల ప్రధాన కార్యదర్శిగా భానుచందర్ గౌడ్



నవతెలంగాణ-నర్మెట్ట

కాంగ్రెస్ పార్టీ నర్మెట్ట మండల ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి భానుచందర్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా గొల్లపెల్లి భానుచందర్ మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని వడ్డిచెర్లలో 'మన వడ్డిచెర్ల హెల్పింగ్ హాండ్స్' వాట్సప్ గ్రూప్ అడ్మిన్ యాదగిరి ఎల్లయ్య, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం రూ.31వేల ఆర్థిక సహాయం మృతుడు ఎండీ.సర్వర్ కుటుంబానికి అందజేశారు. మానవతా దక్పథంతో స్పందించిన దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే, ఎంపీ పర్యటన

నవతెలంగాణ-లింగాలఘణపురం

నేడు తెలంగాణ మాజీ ఉపముఖ్య మంత్రివర్యులు, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ,వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మండలంలోని పర్యటన చేయనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు గురువారం తెలిపారు. ఉదయం 9గంటలకు మండలంలోని కుందారంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో, ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ, 11:30 గంటలకు వనపర్తి గ్రామానికి చెందిన రైతు సంఘానికి సబ్సిడీలో వచ్చిన డ్రోన్‌ను రైతులకు అందజేసే కార్యక్రమంలో పాల్గొంటారని ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామశాఖ అధ్యక్షులు, మాజీ ప్రజాప్ర తినిధులు హాజరుకావాలన్నారు.

మాజీమంత్రి హరీష్‌రావును కలిసిన సంపత్



నవతెలంగాణ-లింగాలఘణపురం

మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్‌రావుని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్ తెలిపారు.

నిరుపేదలందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలి

- 6న కలెక్టరేట్ ఎదుట ధర్నాను జయప్రదం చేయండి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

నిలువ నీడలేని నిరుపేదలకు ఇల్లు ఇల్లు, స్థలాలు, ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 6న జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించు ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జనగామ మండలం శామీర్‌పేటలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇల్లు ఇల్లు స్థలాలు లేని నిరుపేదల కోసం 6న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనకా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, రేషన్‌కార్డ్స్, అన్నిరకాల పెన్షన్స్ ఇవ్వాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో పదేళ్లుగా గత ప్రభుత్వం గానీ , ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడంతో ఇళ్లస్థలాలేని పేదలు ఇబ్బంది పడుతున్నారన్నారు. పెరిగిన ధరలు కుటుంబ ఆదాయం తగ్గిపోవడం వలన స్థలాలు కొనే పరిస్థితి లేదన్నారు. ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ఓట్లేసిన తర్వాత ప్రజలను మరిచిపోయి పాలన చేయటం వలన ప్రజలకు ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయన్నారు. జిల్లాలో ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని సర్వేలు చేస్తున్నారు కానీ నియోజకవర్గానికి వచ్చే 3500 లెక్కలు వేస్తే గ్రామానికి 10 నుండి 20 వరకు, జనగామ వార్డులో 20 నుండి 25 వరకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇండ్లు వస్తాయని ప్రజల్ని ఆశ పెట్టడం తప్ప నిరుపేదలందరికీ వచ్చే పరిస్థితి లేదన్నారు. గ్రామాల్లో గాని జనగామ పట్టణంలోగాని ఇళ్లస్థలాలు ఉండి ఇల్లు కట్టుకోలేని వారు వేలమంది ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జనగామ జిల్లాలో గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనితోపాటు జిల్లాలో రేషన్ కార్డ్స్ లేనివారు పెన్షన్స్‌రానివారు చాలామంది ఉన్నారన్నారు. వీరందరికీ రేషన్ కార్డ్స్ పెన్షన్స్ ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, నాయకులు ఉరుసుల కుమార్, తాండ్ర ఆనందం, మాండ్ర బండయ్య, తాండ్ర సాయిలు,తాళ్లనర్సిరెడ్డి, ఐలయ్య,నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.

మంత్రుల మాస్క్ ఫోటోలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన




నవతెలంగాణ-జనగామ

తమను తమ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని నిరసిస్తూ రాష్ట్ర క్యాబినెట్ మంత్రుల మాస్క్ ఫోటోలను ధరించి సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం స్థానిక కలెక్టరేట్ ఎదుట సమగ్ర ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 24వ రోజుకు చేరుకున్నాయి. సమ్మెలో పాల్గొన్న సమగ్రశిక్ష ఉద్యోగులు మాస్కులను ధ రించి నినాదాలు చేస్తూ నిరసన ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జన గామ జిల్లా జేఏసీ అధ్యక్షులు తాడూరి రమేష్, కార్యదర్శి బైరగోని దయాకర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు శ్రీలతలో ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ సమస్యల ను ప్రభుత్వం పరిష్కరించే అంతవరకు ఆందోళనను కొనసాగిస్తామని తెలిపారు. ప్రస్తుతం క్యాబినెట్‌లో ఉన్న మంత్రులందరూ గతంలో సెప్టెంబర్ 2023 లో తాము చేసిన సమ్మెకు ప్రతిపక్షాల్లో ఉన్న వీరందరూ నిరసన దీక్షలకు హాజరై మద్దతు సంఘీభావం ప్రకటించారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులందరూ చొరవ తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. తమ ఆందోళన ప్రారంభించి 24 రోజులవుతున్న తమ సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరచూపి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు రవీందర్ రెడ్డి, గోరంట్ల యాదగిరి, సుదగాని నరేష్, అంకేశ్వరపు హరి ప్రసాద్, శ్యామల మంజుల, సరిత, అనిత, సునిత, అరుణ, నజియా, బాకీ వెంకటేశ్వర్లు, అబ్బ సాయిలు, గుబులోత్ రవీందర్, రమేష్, నీరజ, సుకన్య రజిత, మాడిశెట్టి మాధవి, ప్రశాంతి, రాధిక పాల్గొన్నారు.

సాగునీటికి ఏళ్లతరబడి రైతుల ఎదురుచూపు

మరమ్మతులు పూర్తి కాని 1ఎల్‌క్యూఆర్, 2ఎల్‌కాలువ





నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

స్టేషన్‌ఘన్‌పూర్ నుండి మాదాపురం వరకు గల దేవాదుల ప్రధాన కాలువ నుండి తిరుమలగిరి, ఈరవెన్ను గ్రామాల పంట పొలాలకు నీరందించాలనే లక్ష్యంతోతీసిన పిల్లకాలువ 1ఎల్‌క్యూఆర్, 2 ఎల్ కాలువ పనులు పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ కాలువకు సంబంధించి 12 ఎకరాల భూమికి రూ.53.16 లక్షలు 33 మంది రైతులకు 2019 మే నెల నాటికి పూర్తిగా డబ్బులు ప్రభుత్వం చెల్లించిం ది. కాలువ ప్రారంభంలోనే కూసా కొమురయ్య అనే రైతుకు 194 సర్వే నెంబర్ కు సంబంధించి 1-27 ఎకరాల భూమికి రూ.8,37,500లు చెల్లించినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రారంభంలో కాలువ తీయుటకు కొమురయ్యగతంలో అభ్యంతరం చెప్పడంతోనే కాల్వ పనులు ఆపినట్లు సంబంధిత అధికారులు అన్నారని రైతులు పేర్కొంటున్నారు. కొంతకాలం స్తబ్దతగా ఉన్న రైతులు ఇటీవల కొంతమంది కలిసి ఆ రైతు కొమురయ్యను కాలువ తీసేందుకు కోరగా కోర్టులో కేసు ఉందని ఒకసారి, నాకు డబ్బులు ముట్ట లేదని ఒకసారి అంటున్నాడని వారు తెలిపారు. ఇరవేన్ను, తిరుమలగిరి గ్రామాలకు సంబంధించిన రైతులు మిగిలిపోయిన కాలువ వద్దకు ఇటీవల రెండు సార్లు వెళ్లి పరిశీలించడం జరిగింది.

పనులకు ఎస్టిమేట్ చేసి పంపించాం : శేషగిరి, డీఈ దేవాదుల

కాలువ పనులు చేయుటకు ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టర్ పని చేయకపోవడం వల్ల, మిగిలిన పనులకు ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వానికి ప్రతి పాదన పంపించాము. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే కొత్త కాంట్రాక్టర్ ద్వారా మిగిలిన పనులు పూర్తి చేస్తాం. కాలువ తీయడానికి ఏవైనా సమస్యలు ఉంటే రైతులతో మాట్లాడుతాం.

ఘంగా డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం జనగామలో అట్టహాసంగా జరిగాయి. జనగామ నియోజకవర్గంలో ఉన్న సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న అనంతరం చేర్యాలలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ప్రతాప్ రెడ్డిపట్టణంలోని డిసిసి కార్యాలయం పక్కనే ఉన్న వేడుకల మందిరంలో కార్యకర్తలు, నాయకులు ప్రజాపతినిధులు ఆయన జన్మదిన వేడుకల కోసం పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. వేడుకల మందిరానికి చేరుకోగానే ప్రతాప్ రెడ్డికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య శిబిరాన్ని ఆయన ముందుగా ప్రారంభించారు. అనంతరం పక్కనే పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆ తర్వాత నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన వేదిక వద్దకు చేరుకున్నారు. అక్కడే నాయకులు పార్టీ శ్రేణుల మధ్యలో కేక్ కట్ చేశారు. ఒకరికొకరు కేక్ పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు, ప్రజాప్రతినిధులకు నిరంతరం అందుబాటులో ఉంటానన్నారు. గత శాసనసభ ఎన్నికలలో స్వల్ప తేడాతో ఓటమిపాలైనప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి చేసిన జిమ్ముకులతో తాను స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నైతిక విజయం తనదేనని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఇందిర కృష్ణ స్వామి, పట్టణ అధ్యక్షురాలు అనిత, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ రామచంద్రం, పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మండలాధ్యక్షుడు నర్సిరెడ్డి,డాక్టర్ రాజమౌళి, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్, మాజీ ఎంపిటిసి దూడల సిద్దయ్య గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్‌గౌడ్, మేడేశ్రీనివాస్, నియోజకవర్గంలోని వివిధ మండలాల ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు వ్యాపార వాణి రంగాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద నాయకులు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

వరంగల్ ఎంపి, పశ్చిమ ఎమ్మెల్యే, కలెక్టర్‌ను కలిసిన టీజీవోలు



నవతెలంగాణ-సుబేదారి

ఎంపి, ఎమ్మెల్యేలను టిజివోలు మర్యాద పూర్వకంగా కలిసారు. నూతన సంవత్సరం సందర్భంగా టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.జగన్మోహన్ రావు, హనుమకొండ జిల్లా శాఖ అధ్యక్షులు డి మురళీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, వరంగల్ ఎంపీ కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టిజీవో సంఘం కార్యవర్గ సభ్యులు అన్నాల శ్రీనివాస్, కోలా రాజేష్, వరంగల్ శాఖ ప్రధాన కార్యదర్శి ఫణి కుమార్,కిరణ్, రాం చందర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, పెద్ది అంజనేయులు,వినోద్‌కుమార్, శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ పధకాలకు అర్హులను ఎంపిక చేయడానికి అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే లు సంఘం నాయకులను కోరారు.

ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి



నవతెలంగాణ-పాలకుర్తి

విద్యార్థిని ,విద్యార్థులు ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలకు చేరినప్పుడే తల్లిదండ్రులకు, గురువులకు, స్వచ్ఛంద సేవా సంస్థల సహకారానికి సార్థకత ఉంటుందని పాలకుర్తి ఎస్సై దూలం పవన్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఈరవెన్ను ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఆత్మీయ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా బహుకరించిన ఆల్ ఇన్ వన్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమన్నారు.ఈకార్యక్రమంలో హెచ్‌ఎం నరేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ప్రమీల, ఆత్మీయ స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు బిర్రు సోమేశ్వర్, ముస్కు కేశవరావు, ఎదునూరి మదర్, అనంతుల పురుషోత్తం, తుడుసు మల్లేష్, జక్కుల రాజు, బిర్రు వెంకటేశ్వర్లు, యార రాజు, అనుము ల మహేందర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ముషీర్ ఖాన్, గోపాల్, వంశీకృష్ణ, భాగ్యలక్ష్మి, కేదారేశ్వరి , లీలావతి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలు ప్రారంభం



నవతెలంగాణ-పాలకుర్తి

ఒకేరాష్ట్రం ఒకే బ్యాంకు సేవలు ఉండాలని కేంద్ర ఆర్థిక శాఖల విభాగం ఆదేశాలు జారీ చేయడంతో 2024 డిసెంబర్ 28 నుండి 31 వరకు ఏపీజీవీబీగా కొనసాగుతున్న బ్యాంకుల్లో సేవలు నిలిచిపోయాయి. ఏపీజీవీబీ స్థానంలో టీజీబిగా రూపాంతరం చెందడంతో 2025 జనవరి 1 నుండి బ్యాంకు సేవలు ప్రారంభమయ్యాయని టీజీబి పాలకుర్తి బ్రాంచ్ మేనేజర్ సమీర్ కుమార్ గురువారం తెలిపారు. కొంత ఫోన్ పే ల సమస్య ఉండడంతో ఖాతాదారులు బ్యాంకు కి నేరుగా వచ్చి సమస్యను పరిష్కరించుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో 927 బ్రాంచీలతో అతిపెద్ద బ్యాంకుగా టీజీబి ఖాతాదారులకు సేవలు అందిస్తుందని అన్నారు. ఏపీజీవీబి పేరు మార్పిడితో టీజీబీగా ఎలాంటి సమస్యలు ఉన్న బ్యాంకు అధికారులను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని ఖాతాదారులను సూచించారు. ఏపీజీవీబీ తరహాలోనే టీజీబి సేవలందిస్తుందని అన్నారు.

సావిత్రిబాయి జయంతి ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-కొడకండ్ల

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బీసీ సంఘం రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామాల్లో బీసీ నాయకులు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గిరగాని క్రాంతి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సేవలు మరువలేనివని ఆమె చేసిన కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షటిల్ బ్యాట్లుపంపిణీ



నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల విద్యార్థులకు కొడకండ్ల యన్స్ క్లబ్ అధ్యక్షుడు దామెర రవీందర్ తన జన్మదినం సందర్భంగా విద్యార్థులకు 20 షటిల్‌బ్యాట్స్, కాక్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్, సెక్రెటరీ గాజుల రాములు , లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రికి శుభాకాంక్షలు



నవతెలంగాణ-కొడకండ్ల

నూతన సంవత్సర వేడుక లను పురస్కరించుకొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయా కర్‌రావుకు బీఆర్‌ఎస్ కొడకండ్ల మండల ఉపాధ్యక్షులు ఎం డి.ఆసిఫ్‌పాషా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ గ్రూప్ ఆఫ్ ర్మస్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నాకు భారీగా తరలిరండి

- సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ప్రకాష్



నవతెలంగాణ-జనగామ

ఇండ్లు ఇండ్లు స్థలాల పట్టాల కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 6న కలెక్టరేట్ ఎదుట నిర్వహించు ధర్నాకు నిరుపేద ప్రజలందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ అర్హులైన పేదల అందరికీ ఇండ్లు ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, కరెంటు, మంచినీరు సౌకర్యం కల్పించాలని, రేషన్ కార్డులు అన్ని రకాల పెన్ష న్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనగామ పట్టణంలో ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ 120 గజాల స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్లు అందరికీ ఇవ్వాల న్నారు. వీటన్నింటి సాధన కోసం 6న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించు ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, శాఖ కార్యదర్శిలు ధరావత్ మహేందర్, బండ సౌందర్య, కొడిదాల అంజమ్మ కొమ్మగాని రాజు, మాదా సుధాకర్, దారం శీను, కొడిదాల తార, అనిత, వరికుప్పల అండాలు, ఉమా,గండి రమ్య మమత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలపై దృష్టి సారించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలిక విద్యాలయాన్ని గురువారం మండల విద్యాశాఖ అధికారి ఈ రవీందర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ పదో తరగతి విద్యార్థుల సిలబస్ ఏ మేరకు పూర్తయిందో పరిశీలించారు. అలాగే బాలిక విద్యాలయం కి చెందిన ఉపాధ్యాయులు దశల వారిగా సమ్మెలో పాల్గొంటున్న దష్ట్యా పదో తరగతి విద్యార్థుల విద్యాబోధనలో అంతరాయం కలగకుండా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు తీసుకోవాలని తెలిపారు.

పరీక్షలు సమీపిస్తున్న దష్ట్యా, సిలబస్ పూర్తి చేయడంతో పాటు, రివిజన్ చేపట్టాలని అన్నారు. అలాగే విద్యాలయ ప్రాంగణంలో ప్రాంగణంలో పచ్చదనం పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు కిచెన్ షెడ్ ను పరిశీలించారు భోజనం తయారీలో పరిశుభ్రతను పాటించాలని, నాణ్యమైన కూరగాయలను వాడాలని ఆదేశించారు.



9న విగ్రహాల ఆవిష్కరణ

ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రాక

నవతెలంగాణ మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో ఈ నెల 4న ఉదయం 9గంటలకు స్వామి వివేకానంద, కొమురం భీం విగ్రహాల ఆవిష్కరణ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ హాజరై ఆవిష్కరించనున్నట్టు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యక్రమాన్ని మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, మున్సిపాలిటీ పరిధిలోని కుల సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, విద్యావంతులు, మేధావులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్, సీపీఐ(ఎం) ఫ్లోర్ సూర్నపు సోమయ్య, సిపిఐ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి, కౌన్సిలర్ పోతరాజు రాజు, మెప్మా డిఎంసి విజయ ఉన్నారు.



సామూహిక మరుగుదొడ్లకు శంకుస్థాపన

నవతెలంగాణ-కురవి

మండల కేంద్రంలోని పశువుల సంత ఆవరణలో సామూహిక మరుగుదొడ్డి నిర్మాణానికి గురువారం కురవి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ రాజేందర్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరభద్రస్వామి దేవాలయం దగ్గర్లో ఉన్న వారంతపు పశువుల సంత సుదూర ప్రాంతం నుంచి వస్తున్న రైతులకు వ్యాపారులకు సౌలభ్యం కోసం మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆవిరి మోహన్‌రావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ దడిగల శరత్, మలిశెట్టి వేణు, బాదే వీరభద్రం, పిఏపిఆర్డీ ఎండి గౌస్, మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎస్ విజయలక్ష్మి, ఏపీవో ఏకాంబరం, ఫీల్డ్ అసిస్టెంట్ కె రజిత పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని బాల్యతండా గ్రామ పంచాయతీలోని బాల్యతండా గ్రామానికి చెందిన జరుపుల రాముకు వచ్చిన సీఎంఆర్ఎఫ్ 24వేల చెక్కును గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆదివాసి ఉపాధ్యక్షుడు బానోతు రామునాయక్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో అంగోత్ మంగ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు బానోత్ సుధాకర్‌నాయక్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను గురువారం మండల కాంగ్రెస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి గురించి ఎమ్మెల్యేతో చర్చించినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, తాడబోయిన ప్రభాకర్ యాదవ్, వేల్పుల శ్రీనివాస్, భూక్యా ప్రవీణ్, తిరుమల ప్రభాకర్‌రెడ్డి, విరబోయిన సంపత్, రసమల్ల నాగేశ్వరరావు, తమ్మిశెట్టి వేంకటపతి, కందుకూరి ప్రదీప్, సుధాకర్‌రెడ్డి, చెరుకుపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



పిచ్చి కుక్కల దాడితో నాటు కోళ్లు మృతి

నవ తెలంగాణ-బయ్యారం

మండలంలోని జగ్గుతండ గ్రామ పంచాయతీ పరిధిలో నాటు కోళ్ల పెంచే రైతు కొత్త సోమిరెడ్డికి చెందిన నాటు కోళ్లను గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో 60కోళ్లను కుక్కలు నోటితో కొరికి చంపినట్లు ఆయన తెలిపారు. నాటు కోళ్ల పెంచుతూ, అవే జీవనాధారంగా జీవిస్తున్న రైతు కుటుంబానికి కుక్కలు కోళ్లను చంపడంతో సుమారుగా 30నుంచి 40వేల రూపాయలు నష్టం వాటిల్లినట్లు తెలిపారు. గ్రామంలో పిచ్చికుక్కల స్వైర విహారంతో ఈ సంఘటన చోటు చేసుకోవడంతో ఆ రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో వీధుల వెంట పిచ్చికుక్కల స్వైర విహారం చేస్తున్నాయని తెలిపారు.

బైక్‌ను ఢీకొట్టిన ట్రాక్టర్.. ఒకరు మృతి

బావోజీ తండాలో ఘటన



నవతెలంగాణ-పెద్దవంగర

ఓ బైక్‌ను ట్రాక్టర్ ఢీ కొట్టిన ఘటనలో బుధవారం ఒకరు మృతి చెందారు. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలం, నిధానపురం గ్రామానికి చెందిన యసాని లక్ష్మణ్ (38) కూలీ పనులు చేసుకుంటూ, భార్య సునిత, కూతురు హేమశ్రీ తో కలిసి జీవనం సాగిస్తున్నాడు. లక్ష్మణ్ తన కూతురిని చూడడం కోసం బుధవారం అత్తారింటికి చిన్నవంగర కు వచ్చాడు. తిరుగు ప్రయాణంలో చిట్యాల గ్రామం మీదుగా తన స్వగ్రామం నిధానపురం కు బైక్ పై వెళ్తున్నారు. ఈ క్రమంలో బావోజీ తండాకు చెందిన బానోత్ వెంకటేష్ తన ట్రాక్టర్‌తో తండాలోని పాఠశాల సమీపంలో రాగానే ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీ కొట్టాడు. ప్రమాదంలో లక్ష్మణ్‌కు తీవ్ర గాయాలు కావడంతో, స్థానికులు గమనించి 108లో తొర్రూరు లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఛాతీలో బలమైన కావడంతో అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి తండ్రి పరశురాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

ఖోఖో క్రీడాకారునికి గ్రామస్తుల అభినందనలు



నవతెలంగాణ-చిన్నగూడూరు

సీఎం కప్ క్రీడల్లో భాగంగా ఖోఖో రాష్ట్ర క్రీడలకు ఎంపికైన క్రీడాకారుడు పులి చందుకు అభినందనలు తెలిపారు. గురువారం స్థానిక మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో చందును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ చిన్న గూడూరు మండల కేంద్రం నుంచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ నాయకులు బర్పటి రణదీప్ మాదిగ, కంచనపల్లి గణేష్, కంచనపల్లి సందీప్, కంచనపల్లి గణేష్, దుడ్డేల గణేష్, పులి నరసయ్య, విజయ్, కండే విజేందర్, దుడ్డేల రాములు, తినపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ కాంట్రాక్ట్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ సూర్య ప్రకాష్

నవతెలంగాణ-బయ్యారం

కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని వెంటనే పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ సూర్య ప్రకాష్ అన్నారు. గురువారం మండలంలోని ఇర్సులపురం ఆశ్రమ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బందంతో కలిసి కాంటాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ ఉద్యోగుల సమ్మెకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లు 20ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో మారుమూల గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో వీధులు నిర్వహిస్తూ గిరిజన విద్యార్థుల సర్వోతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, గిరిజన విద్యాభివృద్ధిలో సిఆర్టి టీచర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నా ఇప్పటి వరకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత ప్రభుత్వం లాగే ప్రతి పక్షంలో



ఉన్నప్పుడు ఒకలాగా అధికార పక్షంలో ఉన్నప్పుడు మరొలాగా వ్యవహరిస్తూ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి, కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వాలు నాయక్, లాలయ్య, అంజయ్య, నాగేశ్వర్, రామయ్య, వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులు భూక్యా రాజేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన రెవెన్యూ అసోసియేషన్ సభ్యులు

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ మహబూబాద్ జిల్లా కమిటీ సభ్యులు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ మహబూబాబాద్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందించారు. గురువారం టిజిఆర్ఎస్ఏ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చలికాలాన్ని దృష్టిలో పెట్టుకుని పేద విద్యార్థులకు కలెక్టర్ చేతులమీదుగా స్వెటర్లు అందించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, మహబూబాబాద్ ఆర్డీవో, ఆర్డీవో తొర్రూర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టిజిఆర్ఎస్ఏ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు భూక్యా శ్రీరాం పరిచయం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు..రాష్ట్ర జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జరుపుల సుధాకర్, జిల్లా అధ్యక్షుడు భూక్య శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రాజు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కోమల, జిల్లా జాయింట్ సెక్రెటరీ1 జరుపల వీరన్న,



జాయింట్ సెక్రటరీ2 శరత్‌చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు నరసయ్య ఉపాధ్యక్షులు సునీల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ భూక్యా నంద, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎర్రయ్య, ఈసీ మెంబర్ జరుపుల బధ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉత్తీర్ణత పెంచాలి

డీఈవో రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

ఏకాగ్రత చదివితే అద్భుతమైన ఫలితాలు సృష్టించవచ్చని మహబూబాద్ జిల్లా విద్యాశాధికారి రవీందర్ అన్నారు. గురువారం కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అందించిన ఆర్థిక సహకారంతో 42మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్‌రెడ్డి, విశిష్ట అతిథులుగా కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివితే పదవ తరగతి పరీక్షలలో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని,మహబూబాబాద్ జిల్లాలో ప్రతి సబ్జెక్టుకు నాలుగు రివిజన్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నామని,ప్రతి సబ్జెక్టు క్షుణ్ణంగా చదవడం అవుతుంది. పబ్లిక్ పరీక్షలలో సునాయాసంగా రాయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ బందం పదో తరగతి మెటీరియల్ అందించడం సంతోషకరమైన విషయమని, వారిని అభినందించారు.



కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, క్రీడా పోషకులు రావుల మురళి, కురెళ్లి సతీష్, ఉపాధ్యాయ బృదం ఆర్ ఏకాంబరం, సత్యనారాయణ, తండ సదానందం, వి నాగేందర్, ఆర్ బిక్షపతి ఎం యాకాంబరం, వి రాజేంద్ర చారి, బి బాలషౌరెడ్డి , కే రాములు, ఎం శ్రీనివాస్, కే పార్వతి, ఎండి జుబేర్ అలీ, వి రాము, కొప్పుల శంకర్, జి నాగరాజు, లింగయ్య, ఆఫీస్ సబార్డినేట్ నవీన్ పాల్గొన్నారు.

పెండింగ్ ఏరియర్స్ చెల్లించాలి

మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్యకు వినతి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్ ఏరియర్స్ చెల్లించాలని టీయూసీఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. టియుసిఐ ఆధ్వర్యంలో గురువారం తొర్రూర్ మున్సిపాలిటీలో చైర్మన్ రామచంద్రయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు నెలల ఏరియర్స్ పెండింగ్‌లో ఉన్నాయని, పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులు కట్ అవుతున్నా అకౌంట్లో జమ కావట్లేదని, దీంతో భవిష్యత్తులో కార్మికులకు ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. ఒకటో తారీకున ప్రభుత్వ ఖజానా నుండి మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొర్రూరు పట్టణం విస్తరిస్తున్న నేపథ్యంలో కార్మికులకు పని భారం పెరిగిందని, అదనపు సిబ్బందిని నియమించి పని భారం తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఎన్నమనేని శ్రీనివాసరావు, శంకర్, జంప, టీయూసీఐ తొరూర్ ఏరియా కమిటీ అధ్యక్షుడు శ్రీరాం పుల్లయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు అరవపల్లి వెంకన్న, మంగళపల్లి ప్రసాద్, బిక్షపతి, శ్రీకాంత్, మురళి, నవీన్, ప్రవీణ్, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



సివిల్ సప్లై హమాలీల సమ్మెకు మద్దతు

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రెండ్రోజులుగా సివిల్ సప్లై హమాలీలు సమ్మె చేస్తున్నారని వారికి టియుసిఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి తెలిపారు. తొర్రూరులోని సివిల్స్ సప్లై పాయింట్ వద్ద రవి మద్దతుగా కార్మికుల ధర్నాను ఉద్దేశించి ప్రసంగించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ తొర్రూరు ఏరియా కమిటీ అధ్యక్షులు శ్రీరాం పుల్లయ్య, సివిల్ సప్లై హమాలిస్ పాల్గొన్నారు.



జీపీ ఎంప్లాయిస్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ నెల్లికుదురు

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సిఐటియూ మండల కమిటీని ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు మారబోయిన శీను అధ్యక్షతన మండల కేంద్రంలో మండల కమిటీని ఏకాగ్రీవంగా ఎన్నుకొని సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సిఐటియు నూతన మండల అధ్యక్షునిగా బోల్లం ఎల్లయ్య ఉపాధ్యక్షులు ఏల్తూరి క్రిష్ణ, కార్యదర్శి, బి వెంకన్న, కోశాధికారి ఎండి సుభాన్, జి రాంకోటి, ప్రచారకర్తగా టి ఎల్లయ్య, సహాయక కార్యదర్శి మయ్యా రాము, మహిళా కో న్వీనర్ ఎర్పుల విజయ, కార్యవర్గ సభ్యులుగా రాద, ఎస్.కె పాషా, విజయ, బాషా, వెంకన్న, రఘు, మహేంద్రా, వీరస్వామి మధు, బిక్షపతి, భవాని, శారదా, పాల్గొన్నారు. నూతన మండల అధ్యక్షుడు మాట్లాడుతూ మా తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం తక్షణమే గుర్తించి సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇస్తూ మేము పడుతున్న ఇబ్బందులను గుర్తిస్తూ మాకు న్యాయం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులు ఉత్తీర్ణత శాతంపై దృష్టి పెట్టాలి

జిల్లా విద్యాధికారి రవీందర్‌రెడ్డి

పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-గూడూరు

పదో తరగతి విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు ఉత్తీర్ణత శాతంపై దృష్టి కేంద్రీకరించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అయోధ్యపురం జడ్పీపిఎస్ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు జిల్లా విద్యాధికారి ఏ రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం స్టడీ మెటీరియల్ అందజేశారు. గతంలో అయోధ్యపురం పాఠశాల పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కీ.శే. కోడెం వెంకటేశ్వర్లు కుమారుడు న్యాయవాది కొడెం శ్రీధర్ సహకారంతో 35మంది విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ మెటీరియల్ అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తీర్ణత పెంచాలంటే ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యా బోధనను సక్రమంగా వినియోగించుకొని లక్ష్యంతో చదవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు ఉపాధ్యాయులు షాహిద్ అలీ, కోడెమ్ రమాదేవి, జగదీశ్వర్, చంద్రమౌళి, శ్రీనివాస్, బిక్షపతి, రమేష్,వెంకటయ్య లక్షపతి, పవన్, నవీన్, కల్యాణి, జ్యోతి, పాల్గొన్నారు.



సీఎంకు తిరుపతి ప్రసాదం అందచేత

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని, ప్రభుత్వ సలహాదారులు వేంనరేందర్‌రెడ్డి గార్లను డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గురువారం మర్యాదపూర్వకంగా కుటుంబ సమేతంగా కలిసి తిరుమల తిరుపతి దేవస్థాన ప్రసాద్దాన్ని అందించారు. తెలంగాణ రాష్ట్రం, డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురు ఆరోగ్యాలతో ఉండాలని రేవంత్‌రెడ్డి పాలన విజయవంతం కావాలని తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రమీల, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ బుక్స్ అందజేత

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 15మంది పదో తరగతి విద్యార్థులకు గురువారం సామాజిక సేవా కార్యకర్త ఏర్పుల కుమారస్వామియాదవ్ ఆల్‌ఇన్‌వన్ స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని రూ.4వేల విలువైన ఆల్‌ఇన్‌వన్ స్టడీ మెటీరియల్స్‌ను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంపత్‌రెడ్డి, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, దురేష్, తుమికి వినోద్ రాజ్, నాగయ్య, రవీందర్, శివరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.



కారోబార్ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని ఉప్పెరగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ బైన రవికుమార్ (36) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని జీపీ కార్మిక సంఘం నాయ కులు గురువారం పరామర్శించి, రూ.16,500 ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు గిరగాని రామస్వామి మాట్లాడుతూ.. కారోబర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతినెల ఒకటో తారీఖున జీతాలు చెల్లించి, తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జీపీ కార్మిక సంఘం నాయకులు శ్రీకాంత్, మధుకర్, కళ్యాణ్, పాషా, సతీష్, లక్ష్మణ్, ఎల్లమ్మ, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



గిరిజన సంక్షేమ డిడిని కలిసిన టిడబ్ల్యూటియు కమిటీ

నవతెలంగాణ కొత్తగూడ

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ యూనియన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వజ్జ సురేందర్ నేతత్వంలో నూతనంగా బదిలీ పై వచ్చిన ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ గూగులోత్ దేశిరాంనాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాసం వీరస్వామి,కార్యదర్శి డాక్టర్ బాదావత్ శోభన్ కుమార్, గౌరవ అధ్యక్షులు ఐలబోయిన వీరయ్య, ఉపాధ్యక్షులు పూనమ్ పూర్ణచంద్రరావు, సహాయ కార్యదర్శి ఇరుప బుచ్చిరాములు, సహాయ కార్యదర్శి మల్లెల శ్రీను పాల్గొన్నారు.



ప్రాథమిక పాఠశాలకు డెస్క్ బెంచీలు విరాళం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నోహిల్ ఎంటర్ప్రైజెస్ ప్రోపరేటర్ మాంకాల భాస్కర్ తండ్రి మాంకాల రాములు జ్ఞాపకార్థం 50మంది విద్యార్థులకు రూ.75వేల విలువ గల డెస్క్ బెంచ్‌లను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేసముద్రం విద్యార్థి విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి, కేసముద్రం విలేజ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకటరామ నరసయ్య, కే సముద్రంస్టేషన్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బందెల రాజు, అమ్మ ఆదర్శ పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కొత్తపల్లి నవిత,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రఘు ప్రసాద్, గ్రామస్తులు హనుమండ్ల ఉప్పల్‌రెడ్డి, యాకమల్లు, కొమరయ్య, సారయ్య, యాకయ్య, కరుణాకర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

గోవింద్ నాయక్, గోపాల్ రెడ్డి పరామర్శ



నవతెలంగాణ- ములుగు

ములుగు మండలం ఇంచెర్ల గ్రామానికి చెందిన కాడసుల రవి రెండు రోజుల క్రితం ఇంచెర్ల సమీపంలోని గట్టమ్మ దేవాలయం వద్ద రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో హన్మకొండ ఎస్ఎస్ఆర్ హస్పిటల్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. గురువారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోరిక గోవింద్ నాయక్,మాజీ జెడ్పిటిసి బేతల్లి గోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పరామర్శించారు. మాజీ సర్పంచ్ మొరే రాజయ్య, మాజీ ఎంపిటిసి మాసిపెద్ది పుష్పలత సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు మామిడి అశోక్ స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ గురుకులాల్లో చేరండి : ములుగు డిసిఓ వెంకటేశ్వర్లు



నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వ గురుకులాల్లో చేరి విద్యావంతులై విజేతలుగా నిలవాలని ములుగు డిసిఒ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతి గురుకులాల్లో ప్రవేశాల కోసం ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్, విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం గురుకుల ప్రవేశాలకు ప్రభుత్వం ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తులు చివరి తేదీ ఫిబ్రవరి 1 2025 లోపు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేయడానికి కులం, ఆదాయం,ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెటులు, ఫొటోలు అవసరమన్నారు. తెలంగాణ ప్రభుత్వం టీజీఆర్ఐఈఎస్, టిజీఎస్ డబ్ల్యూఆర్ఎస్, ఎం జెపి బీసీ వెల్ఫేర్, ట్రైబల్ గురుకులాల్లో, విద్యార్థులకు అవకాశాలు ఉన్నాయని అన్నారు. అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. https://tgcet.ccg.gov.in వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని ములుగు డిసిఒ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.

జిల్లా యంత్రాంగానికి సహకరించాలి : జిల్లా కలెక్టర్ దివాకర



నవతెలంగాణ- ములుగు

మంత్రి దనసరి సీతక్క ఆదేశాలతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, తాము చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు, పాత్రికేయులు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని అన్నారు. జిల్లాలోని పర్యటక రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా ఆకట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లాలో మూతపడిన బిల్ట్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడానికి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకోగా, దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని అన్నారు. జిల్లాలో 4వందల ఎకరాల స్థలంలో పలు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవడంతోపాటు ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో విద్యను బలోపేతం చేయడానికి సిఎస్ఆర్ నిధులతో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థిని విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో బోధన అందించడం జరుగుతున్నదని అన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుందని వివరించారు. జిల్లాలో ప్రజలు ఎలాంటి సమస్యలకు గురైన పాత్రికేయులు తన ద ష్టికి తీసుకురావాలని తాను నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎండీ రఫిక్, జూనియర్ అసిస్టెంట్ కే.శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సీఆర్టీలను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా ఏటూర్నాగారం ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో సిఆర్టి ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని సిఆర్టి ఉపాధ్యాయ బృందం నాయకులు కోరారు. వారు చేపట్టిన నిరవధిక సమ్మె 11వ రోజు గురువారం మేడారంలోని సమ్మక్క- సారలమ్మ, పగడిద్దరాజు, గోవిందరాజు, నాగులమ్మ, జంపన్న వనదేవతలను దర్శించుకుని, వనదే వతల సన్నిధిలో మోకాళ్లపై నిలుచుండి, మోకాళ్లతో నడుచుకుంటూ వినూ త్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 20 సంవత్సరాలు కాంట్రాక్టు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. చాలీచాలని జీవితాలతో ఇబ్బంది పడుతున్నామని పేర్కొన్నారు. వారిని రెగ్యులరైజేషన్ చెయ్యాలని, మినిమం టైం స్కేల్ ఉద్యోగ భద్రత కల్పించి ప్రతి నెల ఒకటో తారీకు జీతాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. మహిళా ఉపాధ్యాయులకు ప్రసూతి సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పోడెం రవీందర్, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ధర సోత్ రాజు, వట్టం శంకర్, అరుణ్ కుమార్, శ్రీరామ్, కిషన్, కిమ భరత్, దేవేందర్, వీరన్న, మంగీలాలు తదితరులు పాల్గొన్నారు.



చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

దళితబంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోగిల మహేష్

నవతెలంగాణ-మంగపేట

రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేయడంతో పాటు అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని ప్రారంభించి దళితుల అభివృద్ధిపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకోవాలని దళిత బంధు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోగిల మహేష్ అన్నారు. గురువారం మండలంలోని అంబేద్కర్ భవన్ లో దళిత బంధు సాధన సమితి మండల శాఖ అధ్యక్షుడు బియ్యం శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహేష్ హాజరై దళిత బంధు ఆత్మగౌరవ సభ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. రెండవ విడత దళిత బంధులో ఎంపికైన లబ్దిదారుల ఖాతాల్లో నిధులు జమ చేసేలా నిర్ణయం తీసుకోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో అన్ని రాజకీయ పార్టీలను, ప్రజాసంఘాలను, దళిత సంఘాలను ఆహ్వానించి దళితుల ఐక్యత దళితుల ఆకాంక్ష, దళితుల ఆవేదన ప్రభుత్వానికి తెలిసేలా శాంతియుత నిరసన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. మంత్రి సీతక్క తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో దళిత బంధు సాధన సమితి రాష్ట్ర గౌరవ సలహాదారు సంజీవయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు కర్రి శామ్ బాబు, డివిజన్ ఇంచార్జ్ కాళ్ల రామక ష? జిల్లా నాయకులు ఎన గందుల మొగిలి, జయరాజు కొలుకుల దేవేందర్, గంధం కిషోర్ మూగల రాము, కూకట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ- ములుగు

సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత సంవత్సరం పదో నెలలో కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ పోరాటంలో భాగంగా సివిల్ సప్లై అధికారులు హమాలి కార్మికుల కూలి రేట్లు పెంచుతామని హామీ ఇచ్చి జీవో విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ తెలిపారు. అనంతరం సివిల్ సప్లై హమాలీ కార్మికుల రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు గురువారం హాజరై మద్దతుగా ఆయన మాట్లాడారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన కూలీ రేట్ల జీవో విడుదల చేయకపోవడం దారుణమని అన్నారు. సివిల్ సప్లై కార్మికులకు ప్రభుత్వం కనీస ప్రమాద బీమా భద్రత కూడా కల్పించడం లేదని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ సంవత్సరం బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కలవల రవీందర్తో పాటు హమాలి సంఘం అధ్యక్షులు సుమన్, రాంబాబు, రమేష్ రాజు పాల్గొన్నారు.

మంత్రి సీతక్క పరామర్శ

నవతెలంగాణ -తాడ్వాయి

ఏటూర్నాగారం ఐటిడిఏలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ఎస్డిసి)లో అటెండర్, మండల కేంద్రానికి చెందిన మోకాళ్ళ లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క గురువారం ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. వారి కుమారుడు మోకాళ్ళ స్వామి (ఫార్మసిస్ట్), వారి కూతుళ్లు- అల్లుళ్ళు, మనుమలు, మనుమరాళ్ళను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మోకాళ్ళ లక్ష్మి మన మధ్యన లేకపోవడం బాధాకరం ఉన్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ అర్రేం లచ్చు పటేల్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోడి సతీష్, మహిళా నాయకులు ముంద్రాతి రాజశ్రీ, సింగిల్ విండో డైరెక్టర్లు యానాల సిద్దిరెడ్డి, జగన్, లింగ చారి, గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు, నాయకులు ఉన్నారు.



మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు : కలెక్టర్, ఎస్పీ



నవతెలంగాణ- ములుగు

జిల్లా కేంద్రం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, జిల్లా ఎస్పీ డాక్టర్ పి శబరీష్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ జాదవ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.



మంత్రి సీతక్కకు, జిల్లా కలెక్టర్కు శుభాకాంక్షలు

తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

నవతెలంగాణ- ములుగు

నూతన సంవత్సర సందర్భంగా టీజీవో సంఘ నాయకులు జిల్లా అధ్యక్షులు ఏం సంపత్రావు, ప్రధాన కార్యదర్శి కే జీవన్ కుమార్ ల ఆధ్వర్యంలో గురువారం మంత్రి ధనసరి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందచేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ములుగు జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకరను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిలిపారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు తరపున హాస్టల్ విద్యార్థుల ఉపయోగార్థం కలెక్టర్ ద్వారా దుప్పట్లు అందజేశారు. అడిషనల్ కలెక్టర్ మహేందర్ జిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ప్రకాశ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొమురయ్య, కే శిరీష, విజయభాస్కర్, జితేందర్ రెడ్డి, శైలజ, ఏం.రాజు వెంకటరమణ, దేవరాజ్, లక్ష్మణ్ నాయక్, రఫిక్, రహీం, జవహర్ రెడ్డి, సారంగపాణి రహీం అహ్మద్, రాజేశ్వరరావు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



కలెక్టర్కు శుభాకాంక్షలు : టీఎన్జీవోస్ యూనియన్

నవతెలంగాణ- ములుగు

టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పోలు రాజు, ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ను, జిల్లా ఎస్పీ శ్రీపీ శబరిష్ని, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జిని, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్ రావుని, జిల్లా అధికారులను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పోలురాజు యూనియన్ భవన్లో సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి జిల్లా ప్రజలకు, ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వానికి ప్రజలకు ఉద్యోగులు వారధిగా పనిచేస్తూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి గడ్డం రమాదేవి, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు సునీత, మీరు సిటీ యూనిట్ అధ్యక్షులు యుగేందర్ రెడ్డి కార్యదర్శి, పంచాయతీ సెక్రెటరీ ఫోరం సభ్యులు, శ్రీవాణి విజయ చింత సరిత రామ్ గోపాల్ ఉదయ్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ వరుణ్, ఈశ్వర్ భాస్కర్, మేఘన, ప్రాన్యూష, స్నేహ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ను మంత్రి ఆవిష్కరణ

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రం లోని క్యాంప్ కార్యాలయంలో గురువారం మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ములుగు జిల్లా ఎస్టియు క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏళ్ళ మధుసూదన్, ములుగు మండల శాఖ అధ్యక్షులు మహ్మద్ హమీద్, ప్రధాన కార్యదర్శి దేగల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర దశరథ్ మండల ఉపాధ్యక్షులు పాడియ రవి తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ- ములుగు

పీఆర్టీయూ ములుగు జిల్లా 2025 డైరీలు, క్యాలెండర్లు గురువారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క చేత ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని, బీద విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించాలని, అందుకు ఉపాధ్యాయుల బాధ్యత ఎంతో ఉందని మంత్రి అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో చాలా వెనుకబడ్డ విద్యార్థులు ఉన్నారని, వారి భవిష్యత్తుకు బాటలు వేసేది ఉపాధ్యాయులేనిన గుర్తు చేశారు. పిఆర్టియుటి ఎస్ ములుగు జిల్లా శాఖ మంత్రికి వారి చిత్రపటాన్ని బహుమతిగా అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వేం యాకుబ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం, ములుగు మండల అధ్యక్షులు సానికొమ్ము ముకుంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి శివప్రసాద్, గోవిందరావుపేట మండల ప్రధాన కార్యదర్శి పాడియా తులసీరామ్, జిల్లా బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మావోలు అజ్ఞాతం వీడి జనంలో కలిసేలా..

కుటుంబ సభ్యులు కృషి చేయాలి : జిల్లా ఎస్పీ శబరిష్

నవతెలంగాణ- ములుగు

అజ్ఞాత మావోయిస్టులుఅజ్ఞాతం విడి జనంలో కలిసేందుకు కుటుంబ సభ్యులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ పి శబరిష్ పిలుపునిచ్చారు. ములుగు టౌన్ లోని పోలీసు హెడ్ క్వార్టర్ లో గురువారం ములుగు జిల్లా నుండి సిపిఐ మావోయిస్టు పార్టీలో7 కొన్ని దశబ్దాలుగా అజ్ఞాతంలో పనిచేస్తున్న రాష్ట్ర కమిటీ హెూదాకి చెందిన తక్కళపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న(వెంకటాపూర్ మండలం లక్ష్మిదేవీపేట (గ్రామం), బడే చొక్క రావు అలియాస్ దామోదర్(తాడ్వాయి మండలం కాల్వపల్లి (గ్రామం), కొయ్యడ సాంబయ్య అలియాస్ అజాద్(గోవిందరావుపేట మండలంమొద్దులగూడెం (గ్రామం), జిల్లా కమిటీ హెూదాకి చెందిన పులసం పద్మ అలియాస్ గంగక్క (కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం (గ్రామం), ఈసం అర్జున్ అలియాస్ రఘుపతి (ఏటూరునాగారం మండలం గోగుపల్లి (గ్రామం), పార్టీ సభ్యుడు సధనపల్లి చందు (ఏటూరునాగారం మండలం ఏటూరు (గ్రామం) కుటుంబ సభ్యులతో కలిసి వారితో పనిచేయుచున్న మావోయిస్టు పార్టీ నాయకులను, సభ్యులను ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయాలా కుటుంబ సభ్యులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుండి వారి పై ఉన్న రివార్డ్ నగదు ఇచ్చి, పునరావాస పథకం క్రింద అన్నివిధాలుగా అండగా ఉంటామని ఎస్పీ శబరీష్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి ఐ డ్రీం ఛానల్ ఆధ్వర్యంలో పండ్లు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్, ఐ డ్రీం ఛానల్ మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.



ములుగు డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక

ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లేశం

నవతెలంగాణ- ములుగు

ఆంగ్ల భాష పై శిక్షణ, నైపుణ్యాభివృద్ధికి రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసిన ఆంగ్ల భాష శిక్షణ కార్యక్రమానికి ములుగు జిల్లా నుండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ములుగు విద్యార్థులు బీఎస్సీ ఫైనల్ ఇయర్ విద్యార్థిని ఎం యువరష్మి, బిఏ సెకండ్ ఇయర్ విద్యార్థి ఎల్ ప్రశాంత్ ఎంపికైనట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం గురువారం పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచింగ్ సెంటర్ (ఈఎల్టిసి)లో నెల రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమం జనవరి 3నుండి ఫిబ్రవరి 2వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. కళాశాల ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ ఎస్ కవిత మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమానికి కళాశాల నుండి ఇద్దరు ఎంపిక కావడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఇందులో విద్యార్థులకు ఆంగ్ల భాష పై నైపుణ్యం, మెలకువలు, మాట్లాడే విధానం వంటి అంశాలపై నిపుణులచే శిక్షణ ఉంటుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి బాలయ్య, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ సోమన్న మరియు అధ్యాపకులు ఎస్ కవిత, సిహెచ్ భాస్కర్, పి నాగమణి, డాక్టర్ కే సరిత, బి శిరీష, డి రాధిక, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ఉదయశ్రీ, డాక్టర్ విజేత, డాక్టర్ శంకర్, డాక్టర్ జగదీష్, తేజో లత, టి. శ్రీను, తదితరలు కలిసి విద్యార్థులను అభినందించారు.



అనాధలైన పిల్లలకు అండగా అయిలి మారుతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అనాధలైన పిల్లల పూర్తి బాధ్యత తీసుకొని అండగా ఉంటామని జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలీ మారుతి తెలిపారు. రెండు రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులు, షేర్ మైక్రో ఫైనాన్స్ సంస్థ వేదింపులకు భూపాలపల్లి మండల కేంద్రంలోని కమలాపూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన బానోత్ చందన, ఆమె భర్త దేవేందర్ ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో వారి ఇద్దరు పిల్లలు అనాధలుగా మారడంతో విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గురువారం స్పందించారు. వారి ఇంటికి వెళ్లి ఆ అనాధ పిల్లల చదువు బాధ్యతలు తీసుకుని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. 25 కేజీల బియ్యం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాంబరాతి పోషన్న, భూపాలపల్లి మండల ఎంఈఓ దేవానాయక్, సేవాలాల్ జిల్లా ప్రెసిడెంట్ భూకే సురేష్, ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ బోనాల మధు, ఫౌండేషన్ యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, తదితర సభ్యులు పాల్గొన్నారు.



అన్ని పీహెచ్సీల్లో డెలివరీలు నిర్వహించాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు

నవతెలంగాణ- ములుగు

అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెలివరీలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు జిల్లా వైద్య అధికారులను ఆదేశించారు. జి ల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లోని సమావేశ మందిరంలో, జిల్లాలోనీ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్బిఎస్కే ప్రోగ్రాం వైద్యులు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మెడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించి, వైద్య ఆరోగ్యశాఖలో ములుగు జిల్లాను ముందు వరుసలో నిలబెట్టాలని డీఎంహెచ్ఓ కోరారు. లక్ష్యసాధన లో నిర్లక్ష్య వైఖరి వహించే వారిపై శాఖా పరమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ల పనితీరును వ్యక్తిగతంగా అడిగి తెలుసుకుని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల, ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ సెంటర్ల పరిధిలో వైద్య, ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని వివరించారు. అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలను ఈ ఫిబ్రవరి చివరి వరకు చేయాలని తెలిపారు. టీబి కేసుల నమోదు సంఖ్యను పెంచి, మందుల సరఫరా పై దృష్టి పెట్టాలని వివరించారు. జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యసాధనకు 100శాతం సాధిస్తామి అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నూతన సంవత్సర కేకును కట్ చేసి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టరు .పవన్ కుమార్ డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్ .రణధీర్ డాక్టర్. చంద్రకాంత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్బిఎస్కే వైద్యులు ,డెమో ఇన్చార్జ్ సంపత్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ దుర్గారావు, పూర్ణ, సంపత్ రావు, డిపిహెచ్ఎన్ శకుంతల, డిపి ఏమో సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

7న గోవిందరావ్పేటలో మెగా జాబ్ మేళా

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతకోసం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఈజీఎంఎం ఎంప్లాయ్మెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ ద్వారా ఈనెల 7న గోవిందరావుపేట మండల పరిధి చల్వాయి పీఎస్ఆర్ గార్డెన్స్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మంత్రి దానసరి సీతక్క హాజరై జాబ్ మేళాను ప్రారంభోత్సవం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత పదవ తరగతి నుండి పీజీ వరకు ఉత్తీర్ణత అయిన వారికి వివిధ 50 ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సుమారు 15000 ఉద్యోగాలను ప్రైవేట్ సంస్థల ద్వారా భర్తీ చేయుటకు వివిధ ప్రైవేటు కంపెనీలలో స్థానిక యువతకు అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.




సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రం లోని మోడల్ స్కూల్లో సైబర్ నేరాలపై చిట్యాల ఎస్సై జి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్స్ లాల్ సింగ్, లింగన్న, సందీప్, నాగరాజు విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిట్యాల సైబర్ వారియర్ లాల్ సింగ్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ గణనీయంగా పెరిగిందని అన్నారు. ఫిషింగ్, పాస్వర్డ్లు లేదా క్రెడిట్ కార్డ్ నంబర్ల వంటి సున్నితమైన సమాచారాన్ని బహిర్గతం చేసేలా బాధితులను మోసగించడానికి నకిలీ ఇమెయిల్లు, సందేశాలు లేదా వెబ్సైట్లను పంపడం జరుగుతుందని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వ్యక్తి గత సమాచారాన్ని అపరిచితులకు ఇవ్వవద్దని సూచించారు.సైబర్ క్రైమ్ బారిన పడితే వెంటనే 1930 సైబర్ హెల్ప్ నెంబర్కి కాల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలిసిన జాగృతి నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



నూతన సంవత్సరం 2025ను పురస్కరించుకొని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను తెలంగాణ జాగృతి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు మాద హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా జాగృతి నాయకులు గురువారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జాగృతి నాయకులు అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండలో గురువారం మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా కోల రాములు, అధ్యక్షులుగా కోల నారాయణ, ఉపాధ్యక్షులుగా బోనాల సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా కోల కుమారస్వామి, కోశాధికారిగా పసు నూటి రాజు, ముఖ్య సలహా దారులుగా కోల చంద్రయ్య, పిల్లల రాములు, కోల ఉప్పలయ్య ఆడిట్ కమిటీ సభ్యులుగా బత్తిని దేవేందర్, బొల్లం రవి,కోల మల్లయ్య ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షులు మాట్లాడారు. మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి తాను అంకితాభావంతో కృషి చేస్తానని చెప్పారు.







బాధిత కుటుంబానికి తోటి కార్మికుల చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన సెంట్రింగ్ కార్మికుడు మహమ్మద్ అలీసాబ్ ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించగా గురువారం మృతుని భార్య అఫ్జల్‌బీకి తోటి సెంట్రింగ్ కార్మికులు, మిల్లర్ కార్మికులు రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. మహమ్మద్ అలీసాబ్‌కు సొంత ఇల్లు లేదని, సమ్రీన్, కమ్రిన్ ఇద్దరూ ఆడ పిల్లలు వున్నందున వారి కుటుంబానికి ఎవరైనా దాతలు సాయం చేయాలని, ప్రభుత్వం నుంచి సాయం అందేలా అధికారులు చొరవ తీసుకుని ఆదుకోవాలని తోటి కార్మికులు కోరుతున్నారు.



పీఆర్టీయు క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పీఆర్టీయు మండల శాఖ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను ఎంపిడిఓ శంకర్‌నాయక్, మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షులు పొనుగోటి అశోక్ రావు,ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు, మండల శాఖ అధ్యక్షులు భూక్య రాములు, ప్రధాన కార్యదర్శి మేడిది నాగేశ్వరావు, ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ వెంకటరమణరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుంపేటి విశ్వనాథం, గొలుసు లక్ష్మయ్య, దడిశెట్టి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీఎస్‌లో తిథి భోజనం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం తిథి భోజన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న సుభాషిణి విద్యార్థులకు స్వీట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు లలితాదేవి, రామస్వామి, నవీన్ కుమార్, ప్రసాద్, కిషన్ పాల్గొన్నారు.

రెండు రోజులు నీటి సరఫరా బంద్

ధర్మసాగర్ ప్రధాన పైప్‌లైన్ కొనసాగుతున్న మరమ్మత్తులు

నవతెలంగాణ వరంగల్

ధర్మసాగర్ నుండి వచ్చే ప్రధాన పైప్ లైన్ కు ఖిలా వరంగల్ ప్రాంతంలో ఏర్పడిన లీకేజీ కి మరమ్మత్తు పనులు కొనసాగుతున్నందున రెండు రోజులు (శుక్ర శని వారాల్లో)వరంగల్ అండర్ రైల్వే జోన్ పరిధి లో నీటి సరఫరా ఉండదని బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర తెలిపారు.ఈ సందర్భంగా ఈ పరిధిలోని ప్రాంతాలైన కరీమాబాద్ నాగమ య్య టెంపుల్, నాగేంద్ర నగర్, శివ నగర్, చింతల్, ఖిలా వరంగల్ తూర్పు కోట, ఖిలా వరంగల్ మధ్య కోట, మైసయ్య నగర్, శాఖ రాసి కుంట, ప్రాంతాల్లో నీటి సరఫరా జరగదని ఆయా ప్రాంతాల ప్రజలు గమనించి సహకరిం చాలని ఎస్ఈ తెలిపారు.

గడ్డి మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని అబ్బాయిపాలెం గ్రామానికి చెందిన అనంతగిరి సతీష్ (32) చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది, కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరి సతీష్ డిసెంబర్ 31న అప్పుల బాధ తటుకోలేక గడి మందు సివించినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే 108కు సమాచారం అందించగా మహబూబాబాద్ ఏరియా హాస్పటల్ తరలించారు. ముడు రోజుల పాటు వైద్యం పొందుతూ గురువారం మృతి చెందినట్లు వారు తెలిపారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

వెంకటేశ్వర్లు రాజీనామా

నవతెలంగాణ-చిన్న గూడూరు

సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్)పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి బండ్లపల్లి వెంకటేశ్వర్లు గురువారం రాజీనామా చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత దశాబ్దాల కాలంగా పార్టీ విస్తరణకు నిర్మాణానికి నిబంధనలకు అనుగుణంగా పని చేయడం జరిగిందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం వ్యక్తిగత కారణాల రీత్యానే పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని తెలియజేశారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

టీఎస్ డిటిఎఫ్ మండల అధ్యక్షుడు తూముల రఘువీర్

నవతెలంగాణ-నల్లబెల్లి

తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మండల డిటిఎఫ్ అధ్యక్షుడు తూముల రఘువీర్, జిల్లా ఎన్నికల అధికారి కొమ్మాలు, రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన డిటిఎఫ్ మండల శాఖ ఎన్నికలలో అధ్యక్షులుగా తూముల రఘువీర్, ఉపాధ్యక్షుడిగా పి రవి, జి మంజుల, ప్రధాన కార్యదర్శిగా కందుల గోవర్ధన్, సహాయ కార్యదర్శులుగా కే నటరాజ్, బి అరుణాదేవి ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహకులు తెలిపారు.ఈ సందర్భంగా రఘువీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులకు రెగ్యులర్ చేస్తామని టైం స్కేల్ వర్తింప చేస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నియంతత్వ ధోరణి తెలియజేస్తుందని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ డి మహేందర్ రెడ్డి, టి అరుణాదేవి, కే చందర్, ప్రశాంత్, ఎన్ మనోహరస్వామి, పున్నమి యాకుబ్‌రెడ్డి పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు స్టడీ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-గూడూరు



మండల కేంద్రంలోని జెడ్పిఎస్ బాలుర పాఠశాలల, తీగలవేణి జెడ్పిపిఎస్ పాఠశాలలోని విద్యార్థులకు గూడూరు మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు, మాజీ ఎంఈఓ చీర బిక్షపతి విజయ దంపతులు గురువారం స్టడీ మెటీరియల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ఏ రవీందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించటమే లక్ష్యంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. రూ.20వేల విలువగల స్టడీ మెటీరియల్ అందజేసిన చీర బిక్షపతి విజయ దంపతులను ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జే రవికుమార్ ,జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు సుజాత , తీగలవేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫరూక, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదాశివ, మచ్చర్ల ఇన్చార్జి హెచ్‌ఎం బాలమురళి,పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

- హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మునీశ్వర్

నవతెలంగాణ కాశిబుగ్గ

సివిల్ సప్లై హమాలీ కార్మికుల కూలి రేట్ల పెంపుకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంపల్లి మునీశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో సివిల్ సప్లై గోధం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో



నిరవధిక సమ్మెను చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంపల్లి మునీశ్వర్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ హమాలీల కూలి రేట్లు ఇతర సమస్యల పరిష్కారానికి గత అక్టోబర్ నెలలో చర్చలు జరిపి చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీల కూలి రేట్లు పెంచుటకు, ఇతర సమస్యల పరిష్కారానికి సంబంధించిన జీవోను విడుదల చేయకపోవడం వల్లనే తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెకువెళ్లడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి దామెర కృష్ణ నాయకులు దేవర రాంబాబు, గంద్రకోట చంద్రమౌళి, కంచె రవి, పోశాల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కూలి రేట్ల జివోను వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

పెంచిన సివిల్ సప్లయ్ హమాలీ కూలి రేట్‌ల జీవోను వెంటనే విడుదల చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆర్డీవో కార్యాలయం ఎదుట సివిల్ సప్లయిస్ హమాలి యూనియన్ (ఏఐటీయుసీ) ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సూపెరిండెటెండ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్ మాట్లాడుతూ 2024 అక్టోబర్ 4న సివిల్ సప్లయస్ కమిషనర్ సమక్షంలో నిర్వహించిన చర్చల్లో హమాలి కార్మికులకు కూలి రేట్ల పెంపు ఒప్పందం కుదిరిందని దానిని అమలు చేసే జీవోను ఇప్పటివరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తూ కార్మికుల పట్ల వివక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. వెంటనే జివో విడుదల చేయకుంటే సమ్మె ఉధతం చేస్తామని,అధికారులు కార్మిక సంఘాల నాయకులతో చర్చలు చేపట్టి బకాయి హమాలి రేట్ లను, యూనిఫామ్ కుట్టు



కూళ్లు, బోనస్, స్వీట్ బాక్స్, పెంచిన జీవోను వెంటనే విడుదల చేయాలని లేకుంటే రానున్న రోజుల్లో చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ జిల్లా కార్యదర్శి చింతకింది కుమార్ స్వామి, సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు కొత్తగట్టు నర్సింగం, బక్కెర కిషోర్, మిట్టపల్లి మహేందర్, మాట్ల రవి, కుమారస్వామి, ముద్ర బోయిన మహేందర్ కాటిటీ మల్లయ్య పాల్గొన్నారు.

వర్ధన్నపేట : హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని హమాలీ కార్మికులు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం కేంద్రంలో సివిల్ సప్లయిస్ గోడౌన్ వద్ద సమ్మె బుధవారం రెండవ రోజు కొనసాగింది. హమాలీ కార్మికుల సమ్మెకు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెఐరిగిన హమాలిరేట్లను బకాయిలతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు.హమాలీ కార్మికుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రజలు నెలసరి రేషన్ సమయానికి రాక ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం తక్షణమే సమస్య పరిష్కరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో టి.ఎం.ఆర్. పి. ఎస్. రాష్ట్ర కార్యదర్శి మరుపట్ల అంజయ్య తెలంగాణ అంబేద్కర్ జిల్లా కోకన్వీనర్ జంగిలి భాస్కర్ హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు జలగం బిక్షపతి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చొరవతో ప్రభుత్వ పాఠశాలకు నూతన బిల్డింగ్

కార్పొరేటర్ చింతాకుల అనిల్

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ- మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావుల చొరవతో స్టేషన్‌రోడ్డులోని కృష్ణ కాలనీ ప్రభుత్వ బాలికల పాఠశాల/జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ అన్నారు. ఈసందర్భంగా గురువారం కార్పొరేటర్ అనిల్‌కుమార్ కృష్ణ కాలనీ ప్రభుత్వ బాలికల పాఠశాల/ కళాశాల విద్యార్థినులకు స్వీట్స్



పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆగస్టు నెలలో ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి 70ఏండ్ల క్రితం నిర్మించిన పాఠశాల భవనం శిథిలవస్థకు చేరడంతో విద్యార్థుల పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. నూతన పాఠశాల భవనం నిర్మించి విద్యార్థుల కష్టాలను తొలగిస్తానని హామీ ఇచ్చారు. సమస్యపై దృష్టి సాధించిన మంత్రి కొండా సురేఖ భవన నిర్మాణానికి అవసరమైన నిధులను కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ద్వారా నిధులు సమీకరించినట్లు తెలిపారు.మొత్తం రూ.5కోట్ల98లక్షలతో నూతన పాఠశాల, కళాశాల భవనాలను నిర్మిస్తున్న కొండా దంపతులకు విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శారద పాఠశాల హెడ్మాస్టర్ అశోక్‌కుమార్ ఉపాధ్యాయులు విద్యార్థినిలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి

టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు జనార్ధన్

నవతెలంగాణ-తొర్రూరు

ప్రభుత్వం ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు కొండం జనార్ధన్ అన్నారు. గురువారం స్థానిక జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో టిపిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల ప్రధాన కార్యదర్శి కొలుపుల శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ ఐలయ్య, జల్లా లక్ష్మీనారాయణ, ఎస్ ఉపేందర్‌రెడ్డి, అనంతరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, జ్యోతి, అశోక్, సబియాభాను, యాకన్న, మహేందర్, సుధాకర్, హేమలత, రాణి, సునీత, ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.



లీక్ అవుతున్న మిషన్ భగీరథ ప్రధాన పైపులు

మూడు నెలలుగా కలుషితమవుతున్న తాగునీరు

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణానికి సరఫరా అవుతున్న మిషన్ భగీరథ మెయిన్ పైప్‌లైన్ లీక్ అవుతుందని సంబంధిత అధికారులకు, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడంలేదని మున్సిపల్ ఐదో వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. తొర్రూరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఐదో వార్డులో గత రెండు నెలలుగా మిషన్ భగీరథ పైపులు లీక్ అవుతున్నాయని, తాగునీరు కలుషితం అవతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లీకైన నీరు నిలిచి బురదగామారి దుర్వాసన వస్తుందని, ఇదే నీరు భూమిలో ఇంకి పైపుల్లో కలిసి నీరు కలుషితం అవతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారిపైనే పరిస్థితి ఇలా ఉంటే ఇంకా వార్డుల్లో, గ్రామాల్లో పరిస్థితి చెప్పనవసరం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని పైపులైను లీక్ కాకుండా, తాగునీరు కలుషిత కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సివిల్ సప్లై హమాలీలకు కూలి రేట్లు పెంచాలి

సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

సివిల్ సప్లై హమాలీ రేట్ల జీవో ఏడాది కావస్తున్నందున ప్రభుత్వం వెంటనే దానిని అమలు చేయాలని, వారికి కూలి రేట్లు పెంచాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మరిపెడ శాఖ ఆధ్వర్యంలో గోదాం ముందు జరిగే నిరవధిక సమ్మెను సుధాకర్‌రెడ్డి సందర్శించి వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం ప్రతి రెండేండ్లకోసారి రేట్లను తప్పనిసరి పెంచాలనే జీవోను అమలు చేయకుండా పెడచెవిన పెట్టడం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. సివిల్ సప్లై హమాలీ కార్మికులను 410జీవో ప్రకారం నాల్గొ తరగతి ఉద్యోగులుగా



గుర్తించాలని, ప్రతి హమాలి కార్మికునికి ఈఎస్ఐ కార్డు, దిగిపోయిన హమాలి కార్మికునికి పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, పని చేస్తున్నప్పుడు ప్రమాదం జరిగితే బీమా సౌకర్యం ఉచితంగా కల్పించాలనే డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, తురక రమేష్, ఎల్లుట్ల నారాయణ, మల్లేపాక యాకన్న, అంజి వెంకన్న రమేష్, టి వెంకన్న, నల్ల కార్తీక్, సురుగు వెంకటేష్, పి రమేష్, హనుమంతు, వీరన్న, మధు, పాల్గొన్నారు.

గార్ల : అన్ని కార్మిక సంఘాలతో చర్చలు జరిపి ఎగుమతి దిగుమతి ధరలను 26రూ.ల నుండి 29 రూపాయల వరకు చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సివిల్ సప్లయిస్,జీసిసి హమాలీ వర్కర్స్ యూనియన్ జీఎసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో రెండవ రోజు గురువారం స్దానిక గోడను వద్ద సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికులకు పెంచిన ధరలు ఏరియర్స్‌తో సహా చెల్లిస్తామని ప్రభుత్వం హమీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పిందని విమర్శించారు. హమాలీ కార్మికులకు ఇచ్చిన హమీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో హమాలీ సంఘం రాష్ట్ర నాయకులు అంబటి వీరాస్వామి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



టీపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ నెల్లికుదురు

టిపిటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జెడ్పిహెచ్ఎస్ ఆలేరు పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి రాందాస్, టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధాజి కవిత చేతుల మీదుగా సంయుక్తంగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి ఏ రామదాసు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా మండల ఉపాధ్యాయులు పనిచేయాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను, ఈ కుబేర్ వద్ద పెండింగ్‌లో ఉన్న నూతన ఉపాధ్యాయుల వేతనాలను మరియు ఇతర బిల్లులను వెంటనే చెల్లించాలని నూతన సంవత్సరంలో అయిన ప్రభుత్వం ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పైన దృష్టి కేంద్రీకరించి పరిష్కరించే ప్రయత్నం చేయాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు నవీన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బిక్షపతి, జయప్రకాష్ ,స్రవంతి, అనిత, బిక్షపతి, నరసయ్య పాల్గొన్నారు.



టిపిటిఎఫ్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి మంకిడి వీరభద్రరావు చేతుల మీదుగా టిపిటిఎఫ్ నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను స్థానిక జడ్పీఎస్ఎస్ బాలుర పాఠశాలలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాపావత్ యాదగిరి నాయక్, గుగులోత్ బాలాజీ నాయక్ లు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న అన్ని కరువు భత్యాలను రాబోయే కేబినెట్ మీటింగ్‌లో ఆమోదించి విడుదల చేయాలని, 317 జీవో వలన నష్టపోయిన స్థానికులు, మెడికల్ గ్రౌండ్స్, స్పౌజ్ కేటగిరి ఉద్యోగులకు వెంటనే బదిలీలను కల్పించి ఆ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. గత నెల రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్‌లను నెరవేర్చి వారి సమ్మెను విరమింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కొండ హనుమంతు, మండల కార్యదర్శి గుగులోత్ సంతు, తోట రమేష్, సామ,ఆర్ ప్రవీణ్ కుమార్, శీలంశెట్టి వెంకటేశ్వర్లు,ఎస్.కె మీరా, కన్నయ్య కె అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్‌టియుతోనే సాధ్యం

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు కొత్త నరసింహారెడ్డి

పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నెల్లికుదురు

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి పిఆర్‌టియుకే సాధ్యమని పిఆర్‌టియు మండల అధ్యక్షుడు కొత్త నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి రాందాస్ చేతుల మీదుగా ఆవిష్కరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్‌టియ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ సంవత్సరం అందరికీ అనుకూలంగా ఉంటుందని తెలిపాడు. త్వరలో జరగబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో టిఆర్టియు అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో టిఆర్టియు ముందు వరుసలో ఉంటుందని అన్నాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు జిల్లా మండల బాధ్యులు లక్ష్మణ్, సోమయ్య, రామ్మోహన్‌రెడ్డి, జలగం శ్రీనివాస్, జనార్ధన్, బిక్కు, జీవన్ కుమార్, ఫణీంద్ర, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి రైతు ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు

నవతెలంగాణ-గార్ల

వరి పంట ధాన్యాన్ని విక్రయించగా వచ్చిన డబ్బులను బ్యాంకు రుణాలు మాఫీ కానందున మండలంలోని దుబ్బగూడెం గ్రామానికి చెందిన రైతు పట్టాభిరామయ్య సీఎం రేవంత్‌రెడ్డికి ట్విట్టర్, ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంక్‌లో రుణాలు మాఫీ కానందున స్దానిక ఎస్ బి ఐ బ్యాంకు అధికారులు ధాన్యం విక్రయించగా వచ్చిన ఎమౌంట్‌ను ఉపసంహరణకు వీలు లేకుండా నిలుపుదల చేశారని ఆవేదన వెలిబుచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి ధాన్యం విక్రయించగా వచ్చిన నగదును బ్యాంకు అధికారులు ఇచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

మహాన్యూస్ క్యాలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం

మహా న్యూస్ 2025నూతన క్యాలెండర్‌ను గురువారం సిఐ రవికుమార్, ఎస్ఐ తిరుపతి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహా న్యూస్ గార్ల-బయ్యారం రిపోర్టర్ సుభాన్, విలేకరులు మద్దినేని గుట్టయ్య, వేమిశెట్టి గిరిబాబు, సింగారపు రమేష్, సమ్మెట ఉపేందర్, బయ్యా మహేష్, మోహన్, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
జయశంకర్-భూపాలపల్లి
శనివారం జనవరి 03, 2025

కల్వకుంట్ల కేసీఆర్ కుటుంబం
రేపో మాపో జైలుకే...

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
నవతెలంగాణ-జనగామ

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, ఆయన కుటుంబంపై కాంగ్రెస్ నేత, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో కేసీఆర్ కుటుంబం పెద్ద మొత్తంలో వన రులను దోచుకుందని ఆరోపించారు. కొత్త రకమైన అవినీతికి పాల్పడ్డారన్నారు. మీ కుటుంబంపై అవినీతి ఆరోపణలు ఎందుకు వస్తున్నాయని కేసీ ఆర్‌ను ప్రశ్నించారు. లిక్కర్ కేసులో ఇరుక్కుని కేసీ ఆర్ కూతురు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తీహార్ జైల్లో ఎన్ని రోజులు ఉందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుస న్నారు. మరోవైపు, ఫార్ములా ఈ కేసులో రేపో మా పో కేసీఆర్ కుమారుడు కేటీఆర్ కూడా జైలుకు వెళ్ల బోతున్నారని కడియం శ్రీహరి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్, హరీశ్ రావు అనేక విధాలుగా సాంకేతిక తప్పులు చే శారని మండిపడ్డారు. కల్వకుంట్ల కేసీఆర్ కుటుంబ మంతా రేపో మాపో జైలులో ఊచలు లెక్కపెట్టబో తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు నిజాయితీపరులైతే మీపై ఇన్ని కేసులు ఎందుకు నమోదవుతాయని కేసీఆర్



కుటుంబాన్ని ప్రశ్నిం చారు. 2014లో కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు ఎన్ని.. ఇప్పుడు ఎన్నో చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పుడు రూ. 10 కోట్ల ఆస్తులు లేని మీకు.. ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు, వందలాది ఎకరాల భూ ములు ఎలా వచ్చాయని కడియం శ్రీహరి ప్రశ్నిం చారు. దళితబంధులో కమీషన్ తీసుకున్నవారు.. ఇప్పుడు నీతులు మాట్లాడటం విడ్డూరంగా ఉంద న్నారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడినవారు నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కడియం శ్రీహరి తప్పు చేస్తే ఆధారాలు చూపించాలని.. ఇకనైనా సాక్ష్యాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

సింగరేణికి కొత్తగనులు రాకుంటే..... మనుగడ ప్రశ్నార్థకం

కేటికే-5 గేట్ మీటింగ్ లో
కొలిమి రాజ్‌కుమార్
నవతెలంగాణ -కోల్ బెల్ట్ :

సింగరేణికి కొత్త గనులు రాకుంటే సింగరేణి మనుగడ ప్రశ్నార్థకమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. గురువారం భూపా లపల్లి ఏరియాలోని కేటీకే -5 గనిలో ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్ కు రాజ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిం చారు. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న పాత బావులు 2035 వరకు పనిచేస్తాయని ఆ తర్వాత నూతన గనులు రావలసిన అవసరం ఉందన్నారు. ఈ విష యంపై యాజమాన్యంతో చర్చించి నూతన గనుల ఏర్పాటుకు కోరడం జరిగిందన్నారు. కార్మికులకు మా సంఘంఇచ్చిన హామీలను యాజమాన్యంతో స్ట్రక్చర్ మీటింగ్లలో మాట్లాడి ఇచ్చిన ప్రతి హామీని పరిష్కరిస్తామని అన్నారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు కోసం ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపము ఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ద ష్టికి తీసుకెళ్ళామని, కార్మికుల చిరకాల కోరిక అయిన సొంత ఇంటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. సింగరేణి



కార్మికులకు ఇన్కమ్ టాక్స్ విషయంలో కోలిండి యాలో 9వ వేజ్ బోర్డు చర్చలలో ఒప్పందాలు జరిగాయని, కోల్ ఇండియాలో ఇప్పటికే కంపెనీ ఉద్యోగులకు పేర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ రాయితీ కల్పి స్తుందని అన్నారు. సింగరేణి కార్మికులకు కూడా మన కంపెనీ ఇన్కమ్ టాక్స్ పైన రాయితీ కల్పిం చాలని యాజమాన్యాన్ని కోరడం జరిగిందన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న మారుపేర్ల విషయంలో స్ట్రక్చర్ మీటింగ్‌లో మాట్లాడి ఆ సమస్య పరిష్కరి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, ఎండి ఆసిఫ్ పాష, రవికుమార్, వి . మల్లిఖార్జున్, యు కుమారస్వామి, ఎన్ నాగేంద్రబాబు,వి. రాజేం దర్, జి తిరుపతి, పి నారాయణమూర్తి, వి అంజనే యులు, నాయక్, ఐ ప్రకాష్, కే తిరుపతిరెడ్డి, భీమ, చుక్కన్న, బి రాయమల్లు, జె రాజు, పి. సమ్మిరెడ్డి, టి. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ
నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలంలోని సుబ్బక్క పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఆనందపు రాజేందర్ ,లావణ్య దంపతుల కుమార్తె ఆనందపు అక్షర స్మారకార్థం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పలకలు ,పండ్లు , స్వీట్లు బహూకరించారు. వారికి పాఠశాల యాజమాన్యం తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎల్ఓసి చెక్ అందజేత
నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం, చెల్పూర్ గ్రామానికి చెందిన చిదురుపు రవీందర్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయన కుటుంబానికి 1,75,000 రూపాయల ఎల్ఓసి చెక్ను గురువారం శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి అందించారు.

సమ్మె విరమింప చేయాలి
డీఎం సివిల్ సప్లై సూపరింటెంట్ గంగాధర రాజు
నవతెలంగాణ-చిట్యాల

సివిల్ సప్లై సంబంధించిన హమాలీలు చేస్తున్న నిరవధిక సమ్మెను విరమింపజేయాలని డీఎం సివిల్ సప్లై సూపరింటెం డెంట్ గంగాధర్ రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సివిల్ సప్లై హమాలీని చేస్తున్న నిరవధిక సమ్మెలో చేస్తున్న హ మాలీలను కలిసి వారికి సంపూర్ణ సంఘీభావం తెలిపి వారి సమ స్యలు తెలుసుకున్నారు. సమ్మె విరిమింపజేయాలని మీ డిమాం డ్స్ ప్రభుత్వం పరిధిలో ఉందన్నారు. త్వరలో పరిష్కరించే విధం గా ప్రభుత్వం ఆలోచిస్తుందని పేర్కొన్నారు. హమాలీల నిరవధిక సమ్మె వల్ల ప్రజా పంపిణీ వ్యవస్థకు ఇబ్బందులు తలెత్తే ప్రమా దం ఉందని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా వెంటనే సమ్మె విరమించి పనులకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది సివిల్ సప్లై హమాలీలు సరిగోమ్ముల సురేష్ ఆరెపల్లి సమ్మయ్య గుర్రపు నరసయ్య కట్కూరి కుమార్ హమాలీలు పాల్గొన్నారు.

వర్గీకరణకు సబ్బండ వర్గాల మద్దతు
ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి
నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో లక్ష డబ్బులు వేల గొంతుల మహా ప్రదర్శన ఫిబ్రవరి 7న హైదరాబాద్ కేంద్రంగా జరగబోతుందని తెలియజేశారు దానిని విజయవంతం చేసుకోవడానికి కళాకారుల యాత్ర మహదేవపూర్ మండలంలో ఈనెల 7న ప్రారంభం కాబోతుం దని అన్నారు. సన్నాహక యాత్రకు హాజరై విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాల పల్లి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి మాదిగ, జిల్లా సీనియర్ నాయకులూ నల్లబుగా ధర్మయ్య తూ టీచర్ల దుర్గయ్య, మహాదేవపూర్ మండల ఎం ఎస్ పి అధ్యక్షులు జిల్లెల్ల నాగరాజు, ఎమ్మార్పీఎస్ మలహర్‌రావు మండల అధ్యక్షు లు కేసారపు నరేష్ మాదిగ కాటారం మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి, కాటారం సీనియర్ నాయకులు రాజబాబు మాదిగ, పత్తి మల్లేష్ మాదిగ మహాదేవపూర్ మండల బేడ బుడగ జంగాల అధ్యక్షులు రాజయ్య, మహాదేవపూర్ మండల ఎమ్మార్పీఎస్ నాయకులు లింగాల నిఖిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్ నాయకులు చింతకుంట సదానందం యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాటారం సబ్ డివిజన్‌లో ఆటలపోటీలు
ప్రయివేటు పాఠశాల యాజమాన్యం
నవతెలంగాణ-మల్హర్‌రావు/కాటారం

ఈ నెల 4,5 వ తేదిన కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు కాటారం ఏరియా అధ్యక్షులు కొట్టే శ్రీశైలం, జిల్లా జనరల్ సెక్రెటరీ సంపత్ రావు, ఉపాధ్యక్షులు కార్తీక్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డిలు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని 19 పాఠశాలల్లో 110 జట్లు కోకో కబడ్డీ పోటీలలో క్రీడలు ఆదర్శ విద్యాలయంలో నిర్వహి స్తున్నట్లు తెలిపారు. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా ఈనెల 5వ తేదీన రానున్నట్లుగా పేర్కొన్నారు. శనివారం ఉదయం ప్రారంభమయ్యే క్రీడోత్సవా లలో ఉదయం ఎనిమిది గంటలకు కాటారం మండల కేంద్రంలో క్రీడాజ్యోతి పురవీధుల్లో ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు హాజరుకావాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం
నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని పెద్దంపేట్ సబ్‌స్టేషన్ పరిధి అంబట్‌పల్లి, పెద్దంపేట్ గ్రామంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మహదేవపూర్ విద్యుత్ ఏఈ శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు 33కేవీ లైను మర మ్మత్తుల దృష్ట్యా ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

బదిలీలపై మే నెల వరకు నిషేధం
నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలు మే నెల వరకు నిషేధిస్తున్నట్లు డైరెక్టర్ (పా) ప్రకటనలో తెలిపినట్లు భూపాలపల్లి ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి గురువారం తెలిపారు. ఒక ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగి మరో ఏరియాకి ట్రాన్సఫర్ కోసం దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తులను ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో నిలిపివేస్తున్నట్లు వివరించారు.

పలిమెల నూతన సహకార సంఘం ఏర్పాటు
నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నూతన సహకార సంఘాలు ఏర్పాటు చేయడానికి పాత సహకార సంఘాల నుండ, రైతుల నుండి ప్రజా ప్రతినిధుల నుండి ప్రతిపాదన రావడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నూతన సహకార సంఘాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆదేశాలిచ్చారు. ఈ మేరకు మహాదేవపూర్‌లో ప్రస్తుతం ఉన్న సహకార సంఘం లోని నూతనంగా ఏర్పడిన పలిమెల మండలానికి సహకార సంఘం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. దీంతో జిల్లా కలెక్టర్ ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు సమాచారం. దీంతో పలిమెల మండల కేంద్రంలో నూతన సహకార సంఘం ఏర్పాటు చేయడం పట్ల మండలానికి చెందిన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జవాసి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు దందర రాజేందర్ హర్షం వ్యక్తం చేశారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు
నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల కేంద్రంలో ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ అమరేందర్ రెడ్డి, స్టేషన్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. పరకాల భూపాలపల్లికి, జమ్మికుంట కి వెళుతున్న వాహనాలను, టేకుమట్ల మీదుగా వస్తున్న వాహనాలను ఆపి తనిఖీలు నిర్వహించారు. లైసెన్స్ లేని డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చా రు. డ్రైవర్లు తమ వెంట ఆర్సీ పొల్యూషన్ డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలను ఉంచుకోవాలని చెప్పారు. వాహనాలకు సంబంధించిన తగిన ఆధారాలు పోలీసులకు చూపాలని చెప్పారు. లేదంటే సీజ్ చేస్తా మన్నారు. వాహనాదారులు సహకరించాలని కోరారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ
నవతెలంగాణ-గణపురం

మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే చెల్పూర్ గ్రామంలో ఎస్టీయూటీఎస్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆవిష్కరించారు. అలాగే శ్రీ మహాసరస్వతీ శతకం పుస్తకావిష్కరణకు రావాలని కోరుతూ ఎమ్మెల్యేకు ఆహ్వానం. ఈ నెల 8వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరునగర్ లోని ఇల్లందు క్లబ్ హౌస్ లో జయశంకర్ సారస్వత సమితి ఆధ్వర్యంలో గడ్డం లక్ష్మయ్య గారు రచించిన పుస్తకావిష్కరణ కు రావాలని కోరారు. అరనంతర ఆహ్వాన పత్రికను సభాధ్యక్షులు, జిల్లా పరీక్షల నియంత్రణాధికారి మండల రవీందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యేకు అందజేశారు.

ముఖ్యమంత్రి సహాయని చెక్కులు మంజూరు
నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్, మహాముత్తారం మండలాలకు సంబంధించిన వివిధ హాస్పిటల్‌లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను గురువారం అందజేశారు. మహాదేవపూర్ మండలంలో మసక సత్యంకు రూ. 20000, మహదేవ్పూర్ గంధసిరి రమేష్‌కు రూ.60000, కాళేశ్వరం చల్లా దేవికకు రూ.23000, బొమ్మాపూర్ శ్రీరాముల పోశంకు రూ.60000, కాలేశ్వరం కోట సొమ్మక్కు రూ.60000, దురుపల్లి ఆగే సంపత్‌కు రూ.60000, బెగులూరు బండం సతతకు రూ.40 వేలు సూరారం చీరల విజయకు రూ.21వేలు, సూరారం జాడి బానయ్య కు రూ.22000, చంద్రుపల్లి చల్ల వెంకట్రెడ్డికి రూ.50,000, కుదురుపల్లి చెన్నూరు పోసక్కకు రూ.45000, లంకలగడ్డ మహా ముత్తారం మండలంలోని కొండ అన్నపూర్ణకు 25000, మహా ముత్తారం నేరెళ్ల రమాకు రూ.50,000, గండి కామారం దుర్గం వెంకటస్వామి కి రూ.12,500, ఎత్తరం గావిడి కవితకు రూ.18000, మహ ముత్తారం బొతుభాగ్యకు రూ.21000, స్తంపల్లి సింగినేని మల్లయ్య కు రూ.50000, బోర్ల గూడెం దాయ సునీతకు రూ.25000 చింతల సమ్మక్కకు రూ. 60000, దౌతపల్లి భౌతిక విష్ణుకు, స్థలం పెల్లి పిపి జాడే మమతకు రూ.31,500, మాలోతు వైశాలికి రూ.31,500 విలువైన చెక్కులను మంజూరయ్యాయి. మంత్రి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీఏ చంద్రశేఖర్ చెక్కులు పంపిణీ చేశారు.

మాజీ ఎమ్మెల్యే పుట్ట పరామర్శ
నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని రుద్రారం, వళ్లెంకుంట గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నౌళ్ల మొండయ్య,నారా లక్ష్మి బాధిత కుటుంబాలను గురువారం బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జి, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్ యాదవ్, యాదగిరి రావు, తాజొద్దీన్, నౌళ్ల సంపత్ పాల్గొన్నారు

కళ్యాణ లక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
నవతెలంగాణ-మల్హర్ రావు

మంత్రి శ్రీధర్‌బాబు వ్యక్తిగత సహాయకులు ఆకుల చెంద్రశేఖర్ గురువారం మంథని నియోజకవర్గంలో కళ్యాణ లక్ష్మీ, షాధి ముబారక్, సిఎంఆర్ఎఫ్ 443 చెక్కులు, రూ.2 కోట్ల 72 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఇందులో భాగంగా కాటారం మండలంలో 20, మహాముత్తారం మండలంలో 11,మహదేవ్ పూర్ మండలంలో 12,మలహర్ రావు మండలంలో 40,పలిమెల మండలంలో8 చెక్కులు మంజూరు అయ్యాయి.